# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | మంగళవారం, | పేజీలు:
సంపుటి: 3 సంచిక: 9 | ఆగస్టు 27, 2024 | 12మంగళవారం,

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## హైదరాబాదులో హైడ్రా... మరి కామారెడ్డిలో కాడ్రా ఎప్పుడో...



2లో

- కామారెడ్డిలో కూడా భారీ భూకబ్జాలు, అక్రమ కట్టడాల సంగతేంటో...
- ఎన్ని కబ్జాలు చేసినా, పార్టీ మారితే ప్రాబ్లం లేనట్టేనా ?
- గతంలో ప్రభుత్వ భూములకు, అసైన్మెంట్ భూములకు ఉన్నతాధికారులు ఇచ్చిన ఎన్.ఓ.సీ లు చెల్లుబాటవుతాయా..?
- శిఖం భూములపై, దేవాదాయ భూములపై కూడా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా?
- హైదరాబాదులో హైడ్రా ఉంటే, కామారెడ్డికి కాడ్రా తెచ్చి పని పడతారా?

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా క్రైమ్ రిపోర్టర్ : కామారెడ్డిలో ప్రభుత్వ భూముల కబ్జాలే కాకుండా మరెన్నో అక్రమ కట్టడాలు కట్టినా వాటి గురించి గతంలో ఎన్ని సార్లు పేపర్లో వార్తలు వచ్చినా అధికారులలో చలనం మాత్రం ఇప్పటికీ లేనే లేదు. కనీసం అధికారులు వార్తా పత్రికలలో వచ్చినటువంటి వార్తలపై స్పందించి, వారిపై ఏం యాక్షన్ తీసుకున్నారో కూడా తెలవని పరిస్థితి. అందుకే కామారెడ్డిలో కూడా హైడ్రా లాంటి వ్యవస్థను తీసుకురావాలని కామారెడ్డి ప్రజలు కోరుతున్నారు. అక్రమ కట్టడాలు కావచ్చు, భూ కబ్జాలు కావచ్చు వీటిని అన్నిటిని ఆపాలి . రోడ్డు వెడల్పులకు గుర్తులు పెట్టి కూడా అక్రమ కట్టడాలు ఎన్నో కడుతున్న అధికారులు మాత్రం ఆపలేకపోతున్నారు . ప్రజాప్రతినిధులు చేస్తున్నటువంటి తప్పిదాలపై ప్రభుత్వం ఎలా స్పందించి చర్యలు తీసుకుంటుందో ఇప్పటికైనా వేచి చూడాలి.

## 35 వేల ఉద్యోగాల భర్తీ



- ప్రిలిమ్స్ ఉత్తీర్ణత సాదించిన 135 మంది అభ్యర్థులకు ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున అందజేశారు.
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తాం
- రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం.
- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 30 రోజుల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామన్నారు. మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నట్లు చెప్పారు. యూపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులై మెయిన్స్ కోసం సన్నద్ధమవుతున్న తెలంగాణ అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పేరిట రూ. 1 లక్ష ఆర్థిక సాయం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు హైదరాబాద్లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్దిదారులకు రేవంత్రెడ్డి చెక్కులు అందజేశారు.

## మహారాష్ట్రలో కూలిన ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం





## 72 సేవలపై స్టాంప్ డ్యూటీ!




- ఫ్రాంచైజీ, కాపీరైట్స్, ప్రకటనలు,
- కార్పొరేట్ ఒప్పందాలపైనా ఫీజులు
- ఆన్లైన్ చేసి, రాబడి పెంచుకోవడంపై దృష్టి
- రిజిస్ట్రేషన్ సేవల్లో మార్పులకు సర్కారు సిద్ధం!
- భూముల విలువలను శాస్త్రీయంగా పెంచాలి
- ప్రజలకు భారంగా పరిణమించకూడదు
- అధికారులకు మంత్రి పొంగులేటి సూచన
- మహారాష్ట్ర, ఎంపీ, కర్ణాటకకు బృందాలు

## సిఎంఆర్ బియ్యం లో గోల్ మాల్!

- ఎఫ్ సి ఐ కి ఇవ్వకుండా కుంటి సాకులు!
- సిఎంఆర్ బియ్యం లో గోల్ మాల్!
- ఎఫ్ సి ఐ కి ఇవ్వకుండా కుంటి సాకులు!
- రైస్ మిల్లర్లపై హైకోర్టు ఆగ్రహం!!
- మిల్లర్ల మీనా వేషాలు!!
- రాష్ట్రంలో కోట్ల రూపాయల బియ్యం స్కామ్!!
- ఎఫ్ సి ఐ కి ఇవ్వకుండా కుంటి సాకులు!
- రైస్ మిల్లర్లపై హైకోర్టు ఆగ్రహం!!
- మిల్లర్ల మీనా వేషాలు!!
- రాష్ట్రంలో కోట్ల రూపాయల బియ్యం స్కామ్!!

2లో



తెలంగాణ కెరటం స్టేట్ క్రైమ్ బ్యూరో: తెలంగాణ రాష్ట్రంలో సర్కార్ సొమ్ముతో రైస్ మిల్లర్లు కు కోట్ల రూపాయల వర్షం కురిపిస్తుంది, 2021-22 నుంచి 2023-24 సంవత్సరంలో ప్రభుత్వం రైతుల దగ్గర నుంచి వివిధ రూపాలలో ఐకెపి సెంటర్ల ద్వారా ,పిఎసిఎస్ సొసైటీలు, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కోట్ల రూపాయల విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేసింది దాదాపు పదివేల కోట్ల రూపాయల బియ్యం మిల్లర్ల నుంచి ప్రభుత్వానికి రావాల్సి ఉన్నట్లు తెలుస్తుంది, ఇట్టి విషయంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సీరియస్ గా పరిగణిస్తూ రైస్ మిల్లు యజమానులు సకాలంలో ప్రభుత్వానికి ఇవ్వవలసిన బియ్యం ఇవ్వకపోతే రెవెన్యూ రికవరీ యాక్ట్ పెట్టక తప్పదని హెచ్చరించింది.

మిగత 2 లో

## సాగు పాఠాలు నేర్చుకుంటూ..

- క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు
- పంటలపై రైతులకు సలహాలు, సూచనలు, అవగాహన



భువనగిరి రూరల్, ఆగస్టు 26: క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ సమాచారాన్ని అందించడంలో బీఎస్సీ అగ్రికల్చర్ ఫైనల్ ఇయర్ విద్యార్థినులు శిక్షణ తరగతుల్లో పాల్గొంటున్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో సాంకేతికతకు పెద్దపీట వేస్తున్న తరుణంలో విద్యారంగంలో సాంకేతికతను ప్రవేశ పెట్టడం, విద్యార్థినులకు మేలు చేస్తోంది. వ్యవసాయ విద్యార్థులకు అవగాహన పెంచేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు దోహదం చేస్తున్నాయి. హైదరాబాద్లోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థినులు ఏరువాక కేంద్రం జిల్లా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. అనిల్కుమార్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్త కె. మమత పర్య వేక్షణలో భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి, వీరవెల్లి, అనాజీ పురం, బొల్లేపల్లి, గౌస్నగర్, తాజ్పూర్, కూనూరు, ముత్తిరెడ్డిగూడెం, మోటకొండూరు గ్రామాలను ఎంపిక చేసుకున్నారు. ఈ నెల ఆగస్టు 12నుంచి డిసెంబరు 12వ తేదీ వరకు మొత్తం నాలుగు నెలల పాటు గ్రామాల్లోనే పర్యటిస్తూ 46మంది విద్యార్థినులు నాగిరెడ్డిపల్లి గ్రామా నికి ఆరుగురు విద్యార్థులు, మిగితా గ్రామాలకు ఒక్కో గ్రామానికి ఐదుగురు చొప్పున గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల నుంచి వ్యవసాయ సమాచారాన్ని, సర్వేల రూపంలో సేకరిస్తున్నారు.

# సిఎంఆర్ బియ్యం లో గోల్ మాల్!

మిల్లర్ల తీరుపై స్వయంగా హైకోర్టు కూడా సీరియస్ గా పరిగణించడం గమనర్హం అట్టి బియ్యం ఎక్కడ ఉన్నాయని దాదాపు అందరూ మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం ఎగ్గొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అక్రమాలను బయటపెట్టేందుకు అవసరం అనుకుంటే ఏసీబీ అధికారులకు ఆదేశాలు ఇస్తామని గౌరవ హైకోర్టు హెచ్చరించినట్లు తెలుస్తుంది, రాష్ట్రంలో వివిధ జిల్లాలోని రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వవలసిన సిఎంఆర్ బియ్యం ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తూ డెడ్ లైన్ వాయిదాలను కోరడం కలక్షేప పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, ప్రభుత్వం సకాలంలో సీఎంఆర్ బియ్యం ఇవ్వని మిల్లర్లపైన రెవెన్యూ యాక్టు ఉపయోగించి ఎన్నిసార్లు నోటీసులు పంపించిన ప్రయోజనం శూన్యం రాష్ట్రంలోని నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లా లో సీఎంఆర్ (కష్టం మిల్లింగ్ రైస్) ప్రభుత్వానికి అప్పజెప్పడంలో రైస్ మిల్లర్లు రాష్ట్రంలో చివరి స్థానంలో ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు అంటున్నారు, ఈ రెండు జిల్లాలో రైసుమిల్లర్ల యజమానుల ఇష్టారాజ్యం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుందని ఆరోపణలు వస్తున్నాయి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధుల అండదండలు అడ్డం పెట్టుకొని అప్పట్లోనే మంత్రులు శాసనసభ్యుల పేర్లతో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వవలసిన సిఎంఆర్ బియ్యం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించారని ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంబంధిత డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తో పాటు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి చేస్తున్న మోసాల పైన కొరడా గులిపిస్తూ సిఎంఆర్ బియ్యం ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు, అయినా రైస్ మిల్ యజమానులు వాయిదాల పేరుతో మరికొన్ని రోజులపాటు డెడ్ లైన్ పేరుతో ప్రభుత్వాన్ని సమయం కోరుతూ కాలయాపన చేస్తున్నారు, వనపర్తి జిల్లాలో మొత్తం 130 కోట్ల సిఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి జిల్లాలోని 85 మంది రైస్ మిల్లర్లు ఇవ్వాల్సి ఉండగా ఇందులో 30 మంది రైసుమిల్లర్ల పై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది, వనపర్తి జిల్లాలో ప్రభుత్వానికి ఇవ్వవలసిన 4422 ఏసీకేలకు గాను కేవలం 942 ఏసీకే లను ప్రభుత్వానికి ఇచ్చినట్లు తెలుస్తుంది,అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లాల్లో కూడా 109 రైస్ మిల్లు యజమానులు 2,99,663 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం నుంచి అందించారు, ఇందులో 2,15,098 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ చేసి ఎఫ్ సి ఐ కి అప్పజెప్పాలి కానీ ఇప్పటివరకు కేవలం 45,645 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే ప్రభుత్వానికి మిల్లర్లు అందించారు, కేవలం అంటే కేవలం 25 శాతం మాత్రమే మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం అప్పజెప్పి చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి, ఒక్క రూపాయి పెట్టుబడి లేకుండా ప్రభుత్వం రైస్ మిల్లర్లకు గత రెండు సంవత్సరాల నుంచి ధాన్యాన్ని సేకరించి ఎలాంటి గ్యారంటీలు తీసుకోకుండా వేల కోట్ల రూపాయల విలువగల ధాన్యాన్ని మిల్లర్లకు అప్పజెప్పడం జరిగింది, అందువల్లనే రైస్ మిల్లర్లు



ఆడిందే ఆట పాడిందే పాటగా చెలగాటమాడుతున్నారని విమర్శలు వస్తున్నాయి, క్వింటాలు ధాన్యానికి మిల్లర్లు 67 కిలోల బియ్యం కష్టం మిల్లింగ్ రైస్ సీఎంఆర్ చేసి భారత ఆహార సంస్థ ఎఫ్ సి ఐ కి తిరిగి ఇవ్వాలి, కానీ రైస్ మిల్లర్లు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ కొంతమంది మిల్లర్లు నేరుగా ధాన్యాన్ని అమ్ముకుంటే మరికొంతమంది బియ్యం గా తయారుచేసి సొమ్ము చేసుకుంటున్నారు, మరి కొంతమంది మిల్లర్లు బాయిల్డ్ చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలుస్తుంది, ఈ విధంగా ఒక్కొక్క రైస్ మిల్ నుంచి ధాన్యం మాయాజాలం అవుతున్న సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు మామూళ్ల మత్తులో నిద్రమత్తులో మునిగి తేలుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి, ప్రభుత్వం నుంచి సేకరించిన ధాన్యాన్ని తిరిగి సీఎంఆర్ ఇవ్వడానికి ఆరు నెలల సమయం ఉన్నప్పటికీ సంబంధిత రైసు మిల్లుల యజమానులు రెండు సంవత్సరాలు అవుతున్న కూడా డీలర్లు దగ్గర ఉన్న ప్రభుత్వ ధాన్యం పక్కదారి పట్టించి కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి, గత రెండు సంవత్సరాల నుంచి వానాకాలం, యాసంగి సీజన్లలో ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి వివిధ రైసు మిల్లర్లకు సీఎంఆర్ నిమిత్తం ధాన్యాన్ని ప్రభుత్వం ఇచ్చిన దాన్యంలో 67% మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంటుంది మిగతా 30% బియ్యం ఏడాదిలోపు సీఎంఆర్ గా చేసి ఇవ్వవలసిన బాధ్యత మిల్లర్లకు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ధాన్యాన్ని సీఎంఆర్ చేయకుండా రైస్ మిల్లర్లు పక్కదారి పట్టించి ప్రభుత్వానికి మొండి చేయి చెబుతున్నట్టు తెలుస్తుంది, ధాన్యం తీసుకున్న మిల్లర్లు నిబంధనల ప్రకారం 15 నుంచి 30 రోజుల్లోపు సీఎంఆర్ చేసి ఎఫ్ సి ఐ కి తిరిగి ఇవ్వాలి కానీ రైసు మిల్లర్లు అత్యధికంగా ప్రభుత్వానికి బకాయి పడినట్లు తెలుస్తుంది, గత కొన్ని రోజుల నుంచి వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లాల్లో రైస్ మిల్లర్లకు నోటీసులు పంపడమే కాకుండా రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద ఆస్తులు జప్తు చేయడానికి వెళ్లిన అధికారులను రైస్ మిల్లర్లు బెదిరిస్తూ భయపెట్టిస్తూ తిరిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు కార్యక్రమాల పేరుతో ప్రభుత్వాన్ని పరోక్షంగా బెదిరిస్తున్నారని విమర్శిస్తున్నారు, అంతే వనపర్తి జిల్లా పరిధిలోని కొత్తకోట జాతీయ రహదారి ప్రాంతంలో ఒక రహస్య ప్రదేశంలో రైస్ మిల్ యజమానుల అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేసుకోవడం ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు రావడం ఈ సమావేశంలో ప్రభుత్వం పైన వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు అందరు పోరాటం చేయుటకు ప్రణాళికలు చేసుకున్నట్టు తెలుస్తుంది, ప్రభుత్వానికి ఇవ్వవలసిన బియ్యం సకాలంలో ఇవ్వకుండా తిరిగి ప్రభుత్వం పైన పోరాటం చేయడానికి రైస్ మిల్ అసోసియేషన్ పూనుకోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి, అందరిని నోరు మూపించి ఎక్కడికి అక్కడ ఎవరు కూడా ప్రశ్నించకుండా డబ్బులతో ఎర్ర చూపి గాలమేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మంత్రులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఎన్నికల ముందు రైస్ మిల్ యజమానుల తో అవసరాలు ఉంటాయని భావించిన ప్రభుత్వ పెద్దలు రాజకీయ నాయకులు రైస్మిల్ యజమాలతో లాలుచి పడుతున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి, అందుకే చూసి చూడనట్లు ఉన్నట్లు తెలుస్తుంది, రైసుమిల్లర్లకు సమయం గడువు కేటాయిస్తూ కాలయాపన చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు, రైస్ మిల్లర్ల పైన కఠిన చర్యలు తీసుకొని గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రైస్ మిల్లర్లు ఇష్టారాజంగా చెలగాటమాడినట్లు ఎక్కడ చూసినా ఆరోపణ వినిపిస్తున్నాయి, ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైస్ మిల్ యజమానుల పైన కఠిన నిర్ణయాలు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఇవ్వవలసిన కొన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సిఎంఆర్ చేసి ప్రభుత్వానికి అప్పజెప్పేందుకు ప్రభుత్వం నిర్ణయాలు కఠినంగా తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు, రైస్ మిల్ యజమానులు మాత్రం నిర్దిష్ట గడువు లోపు డెడ్ లైన్ లోపు ధాన్యాన్ని సీఎంఆర్ చేసి ప్రభుత్వానికి ఇస్తామని అంతవరకు సమయం ఇవ్వాలని రైస్ మిల్ యజమానుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది, దీనికి ప్రభుత్వం అంగీకరిస్తూ కొంత సమయాన్ని గడువు కేటాయించింది ఆలోపు ఇవ్వకుంటే తమ ఆస్తులు జప్తి చేసి ఇలాంటి శిక్షలు పెట్టిన అభ్యంతరం లేదని రాష్ట్రంలోని వివిధ రైస్ మిల్లు యజమానులు అంటున్నారు, కానీ రైస్ మిల్లు యజమానులు ప్రభుత్వం దగ్గర తీసుకున్న ధాన్యాన్ని సిఎంఆర్ చేసి సకాలంలో ఇవ్వకపోవడానికి కాలయాపన చేయడానికి ప్రధాన కారణం కుట్ర మోసం ఉన్నట్లు పరుగులు భావిస్తున్నారు, ప్రభుత్వం వచ్చే సంవత్సరం జనవరి నుంచి రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా పేద ప్రజలకు సన్న బియ్యం (సోనా మైసూర్) బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు ప్రకటించడంతో ఇదే అదునుగా భావించి రైస్ మిల్ యజమానులు అప్పటివరకు కాలయాపన చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుంది, సన్న బియ్యం పంపిణీ చేస్తే ప్రస్తుతం ప్రభుత్వానికి ఇవ్వవలసిన దొడ్డు బియ్యం సీఎంఆర్ కథ సుఖాంతం అవుతుందని రైస్ మిల్లర్లు భావిస్తున్నట్టు తెలుస్తుంది, ఈ విధంగా రైస్ మిల్ యజమానులు ప్రభుత్వాన్ని మోసం చేయడమే కాక రైస్ మిల్లులలో అనేక లోపాలు అక్రమాలు జరుగుతున్నాయని వీటి పైన ఎందుకు సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని అన్ని తెలిసి కూడా అధికారులు తెలియనట్లు నటిస్తున్నట్టు తెలుస్తుంది, ఇప్పటికైనా ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ప్రజలు కోరుతున్నారు, అంతేకాక ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రతినెల పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి రైసుమిల్లలు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి, రేషన్ డీలర్ల దగ్గర పిడిఎఫ్ బియ్యాని మధ్య దళారులు సేకరించి రైస్ మిల్లులో అమ్ముకుంటున్నారని అక్కడి నుంచి రీసైకిలింగ్ ద్వారా రైస్ మిల్లర్లు ఈ విధంగా కూడా సొమ్ము చేసుకుంటున్నారని ఎక్కడ చూసినా లెక్కలకు మించి రైస్ మిల్లులలో ధాన్యం నిలువలు ఉన్నాయని వాటిని ఎందుకు విచారణ చేయలేదని లెక్కకు మించిన ఆస్తులు ధాన్యం రైస్ మిల్ లో నిల్వలు ఉన్నాయని ఈ విషయంపై కూడా జిల్లా కలెక్టర్ తో పాటు విజిలెన్స్ అధికారులు జిల్లా పౌరసరఫరాల అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు, ఇప్పటికైనా రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వవలసిన సిఎంఆర్ బియ్యాని సకాలంలో విడుదల చేయాలని లేని పక్షంలో అలాంటి రైసుమిల్లర్ల పై కఠిన చర్యలతో పాటు రైస్ మిల్లులను సీజ్ చేయాలని పలువురు కోరుతున్నారు, రైస్ మిల్లర్లు కోరిన విధంగా గడువులోపు సీఎంఆర్ ఇవ్వకుంటే ఏమి జరుగుతుందో అప్పటివరకు వేచి చూడాలి

# 72 సేవలపై స్టాంప్ డ్యూటీ!

హైదరాబాద్, ఆగస్టు 26 ప్రజలకు అందించే రిజిస్ట్రేషన్ సేవల్లో మార్పు రావాలని, అదే సమయంలో ఆదాయాన్నీ పెంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటైన స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ పరిధిలో ఉన్న అన్ని ఆదాయ మార్గాలపైనా దృష్టి సారిస్తోంది. అనేక డాక్యుమెంట్లకు స్టాంప్ డ్యూటీని వర్తింపజేయాలని యోచిస్తోంది. సాధారణంగా రిజిస్ట్రేషన్లంటే క్రయవిక్రయాలు, గిఫ్ట్ డీడ్లు, డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లు మాత్రమే మనకు కనిపిస్తాయి. కానీ, తనఖా, లీజ్ అగ్రిమెంట్స్, ఫ్రాంచైజీ లీజ్ వంటివి అనేకం ఉన్నాయి. రిజిస్ట్రేషన్ చట్టంలోని నిబంధనల ప్రకారం 72 రకాల డాక్యుమెంట్ల ద్వారా కూడా ఆదాయాన్ని పొందాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఆ దిశగా కసరత్తు చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు అందించే రిజిస్ట్రేషన్ల సేవల్లో మార్పు రావాలని, అదేసమయంలో సర్కారుకు రాబడినీ పెంచాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలని చెప్పారు. వాటిలో అత్యుత్తమమైన వాటిని రాష్ట్రంలో అమల్లోకి తీసుకొద్దామని అన్నారు. అంటే మరిన్ని సేవలకు రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేసేందుకు సర్కారు సన్నద్ధమైందన్నమాట! ప్రస్తుతం 39 రకాల సేవలు వినియోగంలో ఉన్నా.. వాటికి స్టాంప్‌డ్యూటీ ఆశించిన మేర రావడం లేదు. ఆన్‌లైన్ సేవలు అందుబాటులో లేకపోవడం, కార్యాలయాల వరకు ఏం వెళతామనే ధోరణితో చాలా మంది స్టాంప్ డ్యూటీతో ప్రమేయం లేకుండానే ఒప్పందాలు చేసేసుకుంటున్నారు. ఇకపై ఈ పరిస్థితిని మార్చి, 72 రకాల డాక్యుమెంట్ల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు సర్కారు సిద్ధమవుతోంది. ఉదాహరణకు నైక్ అనే బహుళజాతి సంస్థ తన ఫ్రాంచైజీ లీజ్‌కు ఇచ్చేందుకు ఒప్పందాలు చేసుకుంటుంది. అయితే ఈ ఒప్పందాల డాక్యుమెంట్లకు స్టాంప్ డ్యూటీ ఎక్కడ చెల్లిస్తారనేదానిపై స్పష్టత ఉండదు. ఇలాంటి కంపెనీలు నిత్యం భారీ సంఖ్యలో లీజు ఒప్పందాలు చేసుకుంటూనే ఉంటాయి. వీటన్నింటినీ చట్టం పరిధిలోకి తీసుకొస్తే ప్రభుత్వ ఖజానా కాసులతో కళకళలాడుతుందని భావిస్తున్నారు. అందులో భాగంగానే రిజిస్ట్రేషన్ శాఖ సేవల్లో మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సేవల పరిధిని పెంచాలి.. రాష్ట్రంలో ప్రస్తుతం 72 రకాల డాక్యుమెంట్లు స్టాంప్ డ్యూటీ పరిధిలో ఉన్నా, రిజిస్ట్రేషన్ చార్జీలను మాత్రం కొద్ది మంది మాత్రమే చెల్లిస్తున్నారు. సేల్, గిఫ్ట్, మార్టిగేజ్, డెవలప్‌మెంట్, లీజు అగ్రిమెంట్లు వంటి పత్రాల ద్వారా స్టాంప్ డ్యూటీ ఎక్కువగా వస్తోంది. ఇందులో సుమారు 70 శాతం ఆదాయం విక్రయాలకు సంబంధించిన డ్యాక్యుమెంట్ల ద్వారానే సమకూరుతోంది. పుస్తకాల కాపీరైట్లు, ప్రకటనలు, హీరోల ఒప్పందాలు, కార్పొరేట్ ప్రకటనలు, రియల్ ఎస్టేట్ ప్రకటనల ఒప్పందాలు వంటివి అనధికారికంగా జరిగిపోతున్నాయి. ఇవేమీ స్టాంప్ డ్యూటీ పరిధిలో ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చిపెట్టడం లేదు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్లు సహకరించకపోవడం, అవినీతి వంటి కారణాల వల్ల చాలా మంది తమ డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వెళ్లడం లేదు. ఈ పరిస్థితిని మార్చాలని, ఆన్‌లైన్ సేవలు తీసుకొచ్చి 72 రకాల డాక్యుమెంట్లకు స్టాంప్ డ్యూటీని రాబట్టాలని మంత్రి పొంగులేటి అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిసింది. మరోవైపు కొందరు స్టాంప్ పేపర్లకు అనధికారికంగా ఫ్రాంకింగ్ చేసేస్తున్నారు. రూ.2000 పైన ఫ్రాంకింగ్ చేయాలంటే తప్పనిసరిగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లాలనే నిబంధన ఉంది. అంతకంటే తక్కువ మొత్తంలో స్టాంప్ పేపర్ల మీద ఫ్రాంకింగ్ చేయడంలో కొంత మంది చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. రూ.100 స్టాంప్ పేపర్ మీద ఫ్రాంకింగ్ చేస్తే, సంబంధిత వ్యక్తులకు రూ.1.50 చెల్లిస్తుండగా.. మిగిలిన రూ.98.50 ప్రభుత్వానికి వెళుతోంది.

కానీ, అనధికారికంగా ఫ్రాంకింగ్ చేయడంతో ఖజానాకు నష్టం వాటిల్లుతోంది. దీంతో సాధ్యమైనన్ని ఎక్కువ సేవలను ఆన్‌లైన్ ద్వారా అందించి, ఆదాయాన్ని పెంచుకోవాలని సర్కారు భావిస్తోంది. విలువల పెంపు శాస్త్రీయంగా ఉండాలి రాష్ట్రంలో భూముల విలువల పెంపు శాస్త్రీయంగా ఉండాలని మంత్రి పొంగులేటి ఆదివారం ఎంసీహెచ్‌ఆర్డీలో నిర్వహించిన సమావేశంలో అధికారులకు స్పష్టం చేశారు. విలువల పెంపు ప్రజలకు భారంగా పరిణమించకూడదన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన విధానాలపై అధికారులు దృష్టిపెట్టాలని సూచించారు. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలపై, మార్కెట్ విలువను ఏ ప్రాతిపదికన లెక్కిస్తారనే అంశాలపై అధ్యయనం చేసేందుకు అధికారుల బృందాలు ఆయా రాష్ట్రాల్లో పర్యటించనున్నాయి. 20 శాతం పెంచారు, 40 శాతం పెంచారు.. అనే అశాస్త్రీయ ప్రచారాలకు తావు లేకుండా భూముల విలువలను పెంచాలని మంత్రి సూచించారు. ఆయా ప్రాంతాలు, అక్కడ జరిగే క్రయవిక్రయాలు, బహిరంగ మార్కెట్‌లో భూముల ధరలు వంటి అంశాలను పరిశీలించి.. శాస్త్రీయంగా విలువలను పెంచాలని చెప్పారు. ఇదే అంశంపై మహారాష్ట్ర, కర్ణాటక వెళ్లి వచ్చిన బృందాలు ఇచ్చే నివేదిక ఆధారంగా మరోసారి సమావేశమై చర్చించాలని మంత్రి ప్రతిపాదించినట్లు తెలిసింది.

# త్వరలో మరో 35 వేల ఉద్యోగాల భర్తీ

ప్రిలిమ్స్ ఉత్తీర్ణత సాదించిన 135 మంది అభ్యర్థులకు ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి అత్యధికంగా సివిల్ సర్వెంట్లు రావాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్ఠను పెంచాలని ఆకాంక్షించారు. మెయిన్స్లో ఉత్తీర్ణత సాదించి ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా రూ.1 లక్ష ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. "చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలా మంది ఉపాది అవకాశాలు కోల్పోతున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2వేల మందికి శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి శిక్షణ ఇస్తాం. అంతేకాకుండా యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తాం. 2028 ఒలింపిక్స్లో తెలంగాణ అథ్లెట్లకు అత్యధికంగా పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసింది. 10. 15 రోజుల్లో అన్ని వర్సిటీలకు నూతన వైస్ చాన్సలర్లను నియమిస్తాం. వర్సిటీల్లోని అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేస్తాం. కొందరు ఉద్దేశపూర్వకంగా నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారు. తద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు" అని రేవంత్రెడ్డి అన్నారు.

# హైదరాబాదులో హైడ్రా.. మరి కామారెడ్డిలో కాడ్రా ఎప్పుడో



గతంలో బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం లో జరిగినటువంటి అక్రమాలు జిల్లాలో ఎన్నో ఉన్నా ఇప్పుడు వచ్చినటువంటి రాజకీయ నాయకులు వాటిపై దృష్టి పెట్టకపోవడం అధికార పార్టీ నాయకులు కూడా అలాంటివారికి సపోర్ట్ చేయడం పార్టీలు మారి వస్తే సొంత పార్టీ వాళ్ళనే పక్కనపెట్టి పదవులు కట్ట పెట్టిన పరిస్థితి ఏంటని కామారెడ్డి రాజకీయాలలో బాగా చర్చ మొదలైంది. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో లాగానే కామారెడ్డి కి కూడా హైడ్రా లాంటి ఒక వ్యవస్థను తీసుకువచ్చి రోడ్డు విస్తీర్ణలో అక్రమంగా కడుతున్నటువంటి ఇండ్లను, ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకుంటే బాగుండునని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు.

## మహారాష్ట్రలో కూలిన ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం

మాల్వన్‌లోని రాజ్‌కోట్ కోట వద్ద ఏర్పాటు చేసిన మరాఠా రాజు ఛత్రపతి శివాజీ 35 అడుగుల విగ్రహం సోమవారం (2024, ఆగస్ట్ 26) కూలిపోయింది. నావికా దినోత్సవాలను పురస్కరించుకుని సింధుదుర్గ్ జిల్లాలోని మాల్వన్‌లో ప్రధాని నరేంద్రమోదీ గత ఏడాది డిసెంబర్ 4వ తేదీన ఆవిష్కరించారు. ఏడాదిలోపే విగ్రహం కూలిపోవడంపై ప్రతిపక్షాలు, ప్రజలు, నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 'సింధుదుర్గ్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఈ రోజు కూలిపోయింది. మోదీజీ దీనిని గతేడాది డిసెంబర్‌లో ఆవిష్కరించారు. ఈ విగ్రహం పని చేసిన కాంట్రాక్టర్ ఎవరు? థాణెకు చెందిన ఒక కాంట్రాక్టర్‌కు ఈ పనిని అప్పగించిన విషయం వాస్తమేనా? ఈ కాంట్రాక్టర్‌పై ఎలాంటి చర్య తీసుకోనున్నారు? 'ఖోకే (బాక్సుల) సర్కారుకు కాంట్రాక్టర్ ఎన్ని బాక్సులు ఇచ్చాడు?' అని శివసేన (యూబీటీ) రాజ్యసభ ఎంపీ ప్రియాంక చతుర్వేది ఎక్స్‌లో ప్రశ్నించారు. ఈ విషయంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కాంగ్రెస్ పార్టీ కేరళ సామాజిక మాధ్యం టార్గెట్ చేసింది. ప్రధాని మోదీ ఈ విగ్రహాన్ని ఆవిష్కరించినప్పుడు ఆ కార్యక్రమంలో రాజ్‌నాథ్ కూడా పాల్గొన్నారు. 'ఇది ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసత్వానికి అవమానమని మహారాష్ట్ర మహిళా కాంగ్రెస్ విమర్శించింది. 'సింధ్‌దుర్గ్‌లోని రాజ్‌కోట్ కోట వద్ద కొద్ది నెలల క్రితం ప్రధాని మోదీ హడావుడిగా ఆవిష్కరించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ భారీ విగ్రహం అకస్మాత్తుగా కూలిపోయింది. విగ్రహం అనేక ముక్కలైంది. నాణ్యతలేని మెటీరియల్ వాడటం వల్లే విగ్రహం కూలిపోయిందని మహాయుతి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి' అని సీనియర్ జర్నలిస్టు సుధీర్ సూర్యవంశి పేర్కొన్నారు. గత రెండు మూడు రోజులుగా సింధ్‌దుర్గ్ ప్రాంతంలో బలమైన గాలులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. అయితే.. వాతావరణ ప్రతికూలతలను తట్టుకుని నిలిచేలా విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. నాణ్యతలేని మెటీరియల్ వల్లే విగ్రహం కూలిపోయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## సిపిఎం పార్టీని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ లేదు




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 26: వాస్తవాలు తెలుసుకోకుండా భూ ఆక్రమణలకు పాల్పడ్డ కొమ్మూరికి వత్తాసు పలకడం మానుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజులు అన్నారు. వాస్తవాలు మాట్లాడే సిపిఎం పార్టీని విమర్శించే నైతిక హక్కు వారికి లేదని అన్నారు. రైతుల బాధలు తెలియక పార్టీలు మార్చే కొమ్మూరికి వత్తాసు పలికే వారు ఇప్పటికైనా మారాలని అన్నారు. 2 లక్షల రుణమాఫీ రైతులందరికీ చేసేంతవరకు కాంగ్రెస్ పార్టీపై సిపిఎం పోరాటం చేస్తుందని అన్నారు. నామినేటెడ్ పదవులను అర్హులకు ఇవ్వకుండా అమ్ముకునే పద్ధతిని కొమ్మూరి మానుకోవాలని అన్నారు. భూధాన్ భూమి సర్వే నంబర్ 1030 లోని 7 ఎకరాల ఒక గుంట భూమిని, వెంచర్లు చేసిన వాటిలో మున్సిపాలిటీకి ఇవ్వాల్సిన వాటిని అప్పగించి తన నిజాయితీ చాటుకోవాలని వారన్నారు. ఈ సమావేశం పోలోజు శ్రీహరి అధ్యక్షతన జరుగగా నాయకులు బోయిని మల్లేశం, రాళ్ల బండి భాస్కర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మెతుకు సీమలో వణికిస్తున్న ఎలుగుబంట్లు గిరిజన రైతుపై దాడి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 26: ఎలుగుబంటి దాడిలో గిరిజన రైతుకు తీవ్ర గాయాలు! వాడి పంచాయతీ దూప్ సింగ్ తండా అడవి ప్రాంతంలో ఘటన తీవ్ర గాయాలు రవిని హాస్పిటల్ కు తరలింపు తరలింపు చికిత్స చేయిస్తున్న కుటుంబీకులు ఎలుగుబంటి దాడిలో గాయపడిన రవిని ప్రభుత్వ ఆదుకోవాలి దూప్ సింగ్ తండా వాసుల డిమాండ్ పోచారం అటవీ ప్రాంతంలో.. దాదాపు18 .. 25 పైగా ఎలుగుబంటి.. చిన్నపిల్లలతో హల్చల్ చేస్తున్నాయి! హవేళిఘణాపూర్ ఎలుగుబంటి దాడిలో తీవ్ర గాయలపాలై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సంఘటన వాడి పంచాయతీ దూప్ సింగ్ తండా అటవీ ప్రాంతంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. తండాకు చెందిన రవి సోమవారం ఉదయం అటవీ ప్రాంతంలో ఉన్న అతని పొలం వద్దకు వెళ్లాడు. ఇదే క్రమంలో అటవీ ప్రాంతంలో నుంచి వెంబడించి దాడి కి పాల్పడింది. ఎలుగుబంటి దాడిలో రవికి ముఖంతో పాటు ఒళ్లంతా తీవ్ర గాయాలయ్యాయి. రవి అరుపులు కేకలు వేయడంతో పక్కనే ఉన్న అశోక్, మోహన్ అనే రైతులు అక్కడికి చేరుకొని వెంబడించి తరిమేశారు. అప్పటికి రవి తీవ్ర గాయాలు అయి ఉ ఒడడంతో వెంటనే ఆయనను మెదక్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఏలుగుబంటి దాడిలో గాయాలైన రవికి మెరుగైన చికిత్స అందించి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని తాండవాసులు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి బీట్ ఆఫీసర్ రమేష్ చేరుకొని పరిశీలించారు. రవి అన్ని విధాల ఆదుకునేందుకు ఉన్నతాధికారులు తో మాట్లాడినట్లు ఎఫ్ ఆర్ వో మనోజ్ తెలిపారు. రవికి మెరుగైన చికిత్స చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గుగ్గిళ్ల గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగష్టు 26 : మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మష్టమి ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారోజు శంకరా చారి, సాయిబాబా భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. గ్రామంలోని చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారాణలతో ఆకటుకున్నారు. మొదటగా గ్రామంలోని శివాలయం, హనుమాన్ దేవాలయం, సాయిబాబా దేవాలయం, రంగనాయక దేవాలయల్లో ప్రత్యేక పూజలు చేసి, భజన భక్తులతో పాటలు పడుతూ, పోచమ్మ తల్లి గుడి వద్దకు చేరుకొని ఉట్టిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్టి కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెజ్జంకి లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారోజు శంకరాచారి, సాయి బాబా భజన మండలి భక్తులు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు, చిన్నారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వహిందూ పరిషత్ షష్ఠాబ్ది ఉత్సవాలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 26): విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించి సోమవారం రోజుకు అరవై సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ప్రఖండ అధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వేంకటేశ్వర శర్మ అచ్చంపేట పట్టణంలోని ఓం చౌరస్తాలో పతాకాన్ని ఆవిష్కరించారు. మిత్రులకు, అభిమానులకు, అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలతో జాతి సమైక్యతకు మనమంతా కృషి చేయాలని తెలిపారు. తదనంతరం స్థానిక సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో పరిషత్ షష్ఠాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు అనంతరం కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు చిన్నికృష్ణ,గోపికల వేషధారణలో నృత్య ప్రదర్శనతో, కోలాటాలతో అలరించి శ్రీకృష్ణ జన్మాష్టమిని జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ గౌరవ అధ్యక్షులు డా.బంధం బాల్ నారాయణ,జిల్లా అధ్యక్షుడు సుధాకరయ్య, ప్రాంత సమరసతా ప్రముఖ్ దామోదరశెట్టి,వీరబొమ్మ లక్ష్మి నరసింహస్వామి, కార్యదర్శి కమలేకర్ నాగేశ్వర్ రావు,సహాధ్యక్షులు కోట భాస్కర్ గారు,మహేశ్ చారి గారు,పాండురంగం, భజరంగ్ దళ్ ప్రముఖ్ శివచంద్ర,మాతృ శక్తి విభాగ్ ప్రముఖ్ హేమలత, కట్టా ప్రభాకర్ రెడ్డి, మండికారి బాలాజీ,పెద్ది మురళి,సాయిలీల, నిరంజన్, సింగోటం, వెంకటేష్, ప్రమోద్ ప్రసాద్ గారు, శ్రీనివాసులు,పుర ప్రముఖులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లింగాల లో ఈనెల 28న స్పాట్ కౌన్సిలింగ్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 26 ): తెలంగాణ సాంఘిక సంక్షేమ నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం గురుకుల కళాశాల బాలుర. లింగాలలో 2024-2025 విద్యా సంవత్సరమునకు గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ మరియు బైపిసి మిగిలిపోయిన, (ఖాళీగా ఉన్న 08)సీట్లకు గాను. ఈనెల 28/08/2024 బుధవారం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డి బాలస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు కౌన్సిలింగ్లో పాల్గొను విద్యార్థులు మార్చి 2024 తెలంగాణ ఎస్ ఎస్ సి బోర్డు నిర్వహించు పబ్లిక్ పరీక్షలలో పాల్గొన్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావలెనని ఖాళీలు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వేకెన్సీస్ ఎంపీసీ లో ఎస్సీ 04, ఎస్టి 01, ఎస్సీ సీ 01, మైనారిటీస్ 01, బైపీసీలో బీసీ 01, ఖాళీలు ఉన్నాయని విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ టిసి ,బోనఫైడ్ ,క్యాస్ట్ ,ఇన్కమ్, ఆధార్ ,పాస్పోర్ట్ మొదలగునవి తీసుకొని సకాలంలో కళాశాలలో హాజరుకావాలని వారు కోరారు. పూర్తి వివరాలకు ఫోన్ :9989761536 సంప్రదించాలన్నారు.



# పుట్టిన రోజు శుభాకాంక్షలు ఎస్సై గురుస్వామి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 26): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గురుస్వామి జన్మదిన సందర్భంగా సోమవారం లింగాల మండలం టౌన్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, నాయకులు చెంచేటి శివ, మూడవత్ వినోద్ కుమార్, ఎన్ఐ గురుస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

# రాధాకృష్ణులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ (ఆగస్టు 26) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని రాధాకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా రాధాకృష్ణులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పరశురాం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, కౌన్సిలర్ అభిషేక్ షత్కర్, కో ఆప్షన్ సభ్యులు అంబదాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు ఆంజా గౌడ్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, తాలూకా బీసీ సంఘం యువత అధ్యక్షులు దత్త కురుమ,నాయకులు విజయ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



# గెల్వలాంబ అమ్మవారి ఉత్సవాలలో పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి(ఆగస్టు 26): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల కేంద్రంలో ఆదివారం నాడు శ్రీ శ్రీ శ్రీ గెల్వాలాంబ మాత ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డీజే శివ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆట పాట కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. జానపద గాయకురాలు గంగవనం ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆప్యాయంగా పలకరిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు కెవిఎన్ రెడ్డి, ప్రముఖ సింగర్ నల్గొండ గద్దర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు నారాయణఖేడ్ శాసనసభ్యులు



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం పరిధిలోని శ్రీ రాధాకృష్ణ మందిర్ లో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్న పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు నారాయణఖేడ్ శాసనసభ్యులు గారు అనంతరం మందిర నిర్వాహకులు ఎమ్మెల్యే గారి దంపతులను శాలువాతో సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు అశోక్ రెడ్డి పిఎసిఎస్ చైర్మెన్ మరియు మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు

# కంగ్టి : విషాదం.. బాలుడి ప్రాణాలు తీసిన బర్రె





తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం నాగూర్ (కే) గ్రామంలో 12ఏళ్ల బాలుడిని బర్రె బలిగొంది. గ్రామస్థులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన మారుతి- పారమ్మ దంపతుల 2వ కొడుకు రాజు ఎప్పటిలాగానే సరదాగా ఆదివారం మధ్యాహ్నం బర్రెపై కూర్చొని పొలానికి వెళ్లాడు. అక్కడ గేదెను మేపుతూ తాడును నడుముకు కట్టుకున్నాడు. హఠాత్తుగా గేదె పరుగు పెట్టి రాజును ఈడ్చుకెళ్లింది. దాంతో గాయాలై బాలుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



తెలంగాణ కెరటం నందిగామ ప్రతినిధి ఆగస్టు 26: నందిగామ మండలం చాకలి ధన్ గుట్ట గ్రామ పంచాయతి కి షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేశారు. గబురు చోహాన్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు లబ్ధిదారుడు మూడవత్ రాందాస్ 93500 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సింగల్ విండో డైరెక్టర్ రూప్ సింగ్, నాయకులు చందర్, రవీందర్, శంకర్,డిప్పలా, మిగవత్ నరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు..

## అక్షర హై స్కూల్ లో ఘనంగా కృష్ణష్టమి వేడుకలు




తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.శ్రీకృష్ణష్టమి జన్మదినం సందర్భంగా మక్తల్ మండల కేంద్రంలో ఉన్న స్థానిక అక్షర హై స్కూల్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కర్ మాట్లాడుతూ శ్రీక్రిష్ణుడు పుట్టిన రోజులను విద్యార్థులకు గుర్తుకు చేస్తూ 101 శ్లోకాలను విద్యార్థులచే చెప్పించి వారికీ క్రిష్ణుడు యొక్క గొప్ప చరిత్రను వివరించాడు.... ఈ కార్యక్రమం లోరాఘవేంద్ర రెడ్డి, జగదీష్, లక్ష్మి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్న రు

# కమిషనరేట్ పరిధిలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు

- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధలి
- రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అక్రమ గురించి తనిఖీలి
- ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా నెంబర్ ప్లేట్ లేని తదితర ట్రాఫిక్ వైలేషన్ పై 350 వాహనాలపై కేసులు నమోదులి
- జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 62 నమోదు చేయడం జరిగిందిలి
- అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులపై ఫింగర్ ప్రింట్ డ్రైవ్ ద్వారా 225 వ్యక్తులను తనిఖీలి
- గజ్వేల్, సిద్ధిపేట, హుస్నాబాద్ పట్టణాలలో ఉన్న లాడ్జిలలో తనిఖీలి




తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారులపై నిన్న సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 62 నమోదు చేయడం జరిగింది, మరియు నెంబర్ ప్లేట్ లేని వాహనాల మరియు ఇతర ట్రాఫిక్ వైలేషన్ పై 350 కేసులు నమోదు చేయడం జరిగింది. ఫింగర్ ప్రింట్ డ్రైవ్ ద్వారా 225 మంది అనుమాదస్పద వ్యక్తులను తనిఖీలు చేయడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పకుండా వేయించుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా లాడ్జిలలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మీ బాబు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, సైదా, లతీఫ్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, మురళి, మరియు సంబంధిత ఎస్ఐలు, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాల్లో ఆలుపెరగని యోధుడు రాజకీయ భీష్ముడు పట్లోళ్ల కిష్టారెడ్డి

- ఎంపీ సురేష్ శెట్కర్, శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి,జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం న్యూస్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం:రాజకీయాల్లో ఆలుపెరగని యోధుడు రాజకీయ భీష్ముడు కిష్టారెడ్డి సేవలు చిరస్మరణీయం అని ఎంపీ సురేష్ శెట్కర్ అన్నారు. ఆదివారం కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే పట్లోల కిష్టారెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్ మండలం పంచగామలో సమాధి వద్ద శ్రద్ధాంజలి కడించారు. నారాయణఖేడ్ స్థానిక మా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సాధారణ కార్యకర్తల నుంచి రాజకీయాలు ప్రారంభించి సర్పంచ్ పదవి నుంచి మొదలుకొని ఎమ్మెల్యేగా ఎన్నికైన వారు కిష్టారెడ్డి అని అన్నారు. 1984 లో క్రియ శీలక రాజకీయాల్లో చేరిన ఆయన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారన్నారు. 1970 లో పంచగమా గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై 1982 వరకు కొనసాగారు అన్నారు. 1989, 1999, 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా తిరుగులేని నాయకునిగా గెలుపొందారున్నారు. 1989 టీటీడీ బోర్డు సభ్యులుగా, 2009, 2014 పబ్లిక్ అకౌంట్ కమిటీ(పీఏసీ) చైర్మన్ కూడా పనిచేశారన్నారు. పదవులు శాశ్వతం కాదు.. పదవిలో ఉన్నప్పుడు చేసిన పనులే శాశ్వతమని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. నేడు నారాయణఖేడ్ మాజి ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి తనతో ఉన్న మంచి బంధాన్ని గుర్తుచేశారు. ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. జహీరాబాద్ ఎంపీగా, నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా గెలిచి ఆయన కలలు నిజం చేశామన్నారు. శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి మాట్లాడుతూ. అలాగే జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు...కిష్టారెడ్డి న్యాయవాదిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు ఎనలేని సేవలు చేయడం వల్లనే ఆయన మరణించి ఎన్ని సంవత్సరాలు గడిచిన ప్రజల హృదయాల్లో ఆయన ఉన్నాడని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కష్టనష్టాలు సేవలు అందించిన ఘనత కిష్ట రెడ్డి గారికి దక్కిందని తెలిపారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... నారాయణఖేడ్ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవలు ఇప్పటికి కూడా ప్రజలు మర్చిపోలేదని, ఆయన చూపిన మార్గంలోని నడుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, పట్లోల సుధాకర్ రెడ్డి, మాజీ ప్రణాళిక సంఘం అధ్యక్షుడు నగేష్ షట్కార్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ కౌన్సిలర్లు,మాజీ సర్పంచ్ పట్లోల విట్టల్ రెడ్డి, జడ్పిటిసిలు అంజయ్య, యాదగిరి, పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, వెంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, లోకేష్ రెడ్డి, జుజాల్పూర్ సుభాష్ రెడ్డి,రషీద్, శంకరయ్య స్వామి, సాగర్ శెటకర్, అడవి రెడ్డి, అలకరి సత్యనారాయణ, భోజిరెడ్డి, ఏ దామ నాగన్న, సాధుల్, పండరి నాయక్,గుండు నరేందర్, వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీ పిరప్ప,సర్పంచులు, ఎంపీటీసీలు, సభ్యులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కనువిప్పు కార్యక్రమం

- పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం తేదీ: 25-08-2024 రాత్రి సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ చౌరస్తాలో నిర్వహించడం జరిగిందిలి
- వన్ టౌన్ ఎస్ఐ కనకయ్య గౌడ్, పోలీస్ కళాబృందం సభ్యులు, తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు కార్యక్రమం నిర్వహణలి
- మోటర్ సైకిల్ నడిపే ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించాలిలి
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలిలి




ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, మరియు పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారు, ఎవరెవరితో తిరుగుతున్నారు, వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని తెలిపారు యువతి యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు* సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు* ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నమ్మిన పార్టీ సిద్ధాంతాల కోసం బంధుత్వాలను పక్కన పెట్టాం.

- ఎంపీ అరుణమ్మ.
- రాజకీయాలను శాసించిన గొప్ప వ్యక్తి నర్సిరెడ్డి. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.
- నర్సిరెడ్డి విగ్రహం పునర్ ప్రతిష్ట హారిక హాజరైన అభిమానులు.









తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. నమ్మిన పార్టీ సిద్ధాంతాల కోసం బంధుత్వాలను పక్కన పెట్టడంతో తండ్రి సహాయం లేక కొద్ది ఓట్ల మెజార్టీతో పార్లమెంటు సభ్యురాలు ఓడిపోయానని అరుణమ్మ అన్నారు. మక్తల్ ట్యాంకు బండుపై సోమవారం చిట్టెం నర్సిరెడ్డి విగ్రహ పునప్రతి ష్టాపన. 95వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆమే మాట్లాడుతూ చిట్టెం కుటుంబానికి క్రమశిక్షణ నిబద్ధత ఉందని తమ ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల అభివృద్ధి కోసం పనిచేయడంతొ ప్రజలు తమ కుటుంబంలో ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా ప్రజలు గేలిపిస్తు ఆదరిస్తున్నారని. ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీ నుండి ఎంపీగా పోటి చేస్తున్న తండ్రి నర్సిరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్నారని పార్టి సిద్ధాంతం కోసం తన ఓటమికి పనిచేశారని .ఆ రాజకీయాలను చిట్టెం కుటుంబ సభ్యులు అలవర్చుకున్నారని ఆమె అన్నారు, వెనుకబడిన మహబూబ్నగర్ జిల్లా ప్రజలు.వలసలు ఆగాలంటే బీడు భూములకు సాగునీరు అందాలని దానికోసం ఆయన అహర్నిశలు కృషి చేశారని .అందులో భాగంగానే లిఫ్ట్ ఇరిగేషన్ల అంకురార్పణ అని సంగంబండ. భూత్పూర్. వారి కృషి వల్లనే అని ఆమె అన్నారు, అనంతరం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నూనుగు మీసాల వయ్యస్సులో ఉన్న నన్ను కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి సర్పంచ్ గా గెలిపించి నాకు రాజకీయ పాఠాలు నేర్పి నాకు రాజకీయ గురువయ్యారని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆయన చెప్పిన సిద్ధాంతం ఆచరించడంతో తను ఎమ్మెల్యేగా నేగ్గా అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. చిట్టెం కుటుంబంలో ఆగస్టు నేల్లో 6 మంది వ్యక్తులం పుట్టిన రోజులు రావడంతో సంతోషంగా జరుపుకునే వారి మని కానీ 2015 ఆగస్టు 15 విషాదం నింపిందని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అన్నారు.మా తాతగారు ప్రజలకు సేవ చేస్తే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారన్న చేప్పేవారని ఆమాటలు నేటి ఈ సమావేశం తో అక్షర సత్యాలయ్యావని నా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసిన వ్యక్తి చిట్టెం నర్సిరెడ్డిని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు, ప్రజల కోసమే సేవ చేసి ప్రజల అబివృద్ధి కోసమే అంకితమైన చిట్టెం కుటుంబమని ఆయన నేర్చిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటామని మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాంగ్రెస్ తెరాస నాయకులు అభిమానులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ కాశీవిశ్వేశ్వర ఆలయంలో రుద్రాభిషేకం కార్యక్రమానికి హాజరైన గుట్టపు మచ్చెందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ గుట్టపు మచ్చెందర్ దంపతులు



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ (26 ఆగస్టు) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నేడు 4వ శ్రావణ సోమవారం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ.కాశీవిశ్వేశ్వర ఆలయంలో రుద్రాభిషేకం కార్యక్రమానికి హాజరైన గుట్టపు మచ్చెందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ గుట్టపు మచ్చెందర్ దంపతులను మరియు వారి కుటుంబ సభ్యులను పూర్ణ కుంభంతో తమ్మేళ భజనలతో ఘన స్వాగతం పలికిన శత ప్రతిష్ఠాచార్య,పురోహిత సార్వభౌమ శ్రీ.మలమంచిలి గురు రాజ శర్మ గారి పురోహిత బృందం అనంతరం రుద్ర హిమం మరియు రుద్రాభిషేకం నిర్వహించిన ఛైర్మెన్ దంపతులు తదుపరి అన్నదానం చేసిన ఛైర్మెన్. ఛైర్మెన్ దంపతులను సన్మానించిన ఆలయ పూజారులు ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ అనుముల మారుతి, మాజీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి,కల్హేర్ మండల ఎంపీపీ గుట్టపు సుశీల అంజయ్య, ఖేడ్ మండల తాజామాజీ జడ్పిటిసి లక్ష్మిబాయి రవీందర్ నాయక్,సిర్గాపూర్ మండల జడ్పిటిసి రాఘవ రెడ్డి,ఖేడ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు గంగారాం ముదిరాజ్,కృష్ణపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి,గీత పారిశ్రామిక సంఘం తాలూకా డైరెక్టర్ శంకర్ గౌడ్,శెల్గిర నాయకులు జగతి రాజు ముదిరాజ్,మంగళ్ పేట్ నాయకులు పండరి ముదిరాజ్,హంగార్గ – బి నాయకులు మనోహర్, శ్రీకాంత్, జుకల్ నాయకులు జగదీష్ పాటిల్ ఫౌండేషన్ ప్రతినిథులు హర్షవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్,అభి పవార్,సంతిష్,అనుముల తుకారాం తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పట్టణంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26: నియోజకవర్గం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో నిర్మిస్తున్న 300 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్. సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరలో కరెంట్, డ్రైనేజీ మరియు ఇతర మౌలికసాదుపాయల పనులను వెంటనే పూర్తీ చేయాలని ఆదేశించారు.ఇండ్లను పూర్తిచేయడానికి మరో సుమారు 40 లక్షల నిధులు కావాలని అధికారులు కోరగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ (ఎస్ డి ఎఫ్ ఈ ) సాయంత్రం వరకు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నిధులు మంజూరు చేపీయడంజరుగుతుంది అని అన్నారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా నిజమైన లబ్దిదారులకు 300 కుటుంబాలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లను మరో 15-20 రోజులలో అందజేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ తో ఏఈ, డిఈ, మున్సిపల్ అధికారులు, సంబధిత కాంట్రాక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎల్లారెడ్డి నియోజకవర్గం.

# చేర్యాలలో అక్రమ కట్టడాలను కూల్చేయాలి

- హైడ్రా పేరుతో సర్కారు రాజకీయ కుట్ర
- మున్సిపల్ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 26: హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అండ్ అసెట్ (ప్రొటెక్షన్ ఏజెన్సీ) హడలెత్తిస్తున్నది. కాగా హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కుట్రలకు తెరతీసిందని.. బీఆర్ఎస్ నేత, మున్సిపల్ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. హైడ్రా పేరుతో అక్రమ కూల్చడాలను స్వాగతిస్తున్నామని అన్నారు. దీన్ని రాజకీయ కుట్రగా కాకుండా ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను తొలగించడం, చెరువులను కాపాడలన్నారు. పర్మిషన్ లేని నిర్మాణాలు, బఫర్ జోన్, చెరువులను ఆక్రమించి ఎఫ్? టీఎల్ పరిధిలో నిర్మించిన బిల్డింగ్ లను నేలమట్టం చేయాలనీ సూచించారు. హైడ్రాను చేర్యాల లో కూడా అమలు చేయాలన్నారు. చేర్యాల లోని కుడి చెరువు పరిధిలో ఉన్న భూముల్లో అక్రమ కట్టడాలు ఉన్నాయని అందుకు వాటిని గుర్తించి కూల్చేయాలని తెలిపారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ కీ చెందిన అనురాగ్ కాలేజీ అన్ని అనుమతులతోనే నిర్మించారని, అక్కడ ఎంతో మంది విద్య,వైద్యం పొందుతున్నారని తెలిపారు. రాజకీయ దురుద్దేశంతోనే కాలేజీలు, విద్యాసంస్థలపై ప్రభుత్వం దాడులు చేస్తుందని సతీష్ గౌడ్ మండిపడ్డారు.రుణమాఫీపై కుంటిసాకులు చెప్పడం కాదు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.సమస్యల వలయంలో రాష్ట్రం ఉంటే రాజకీయ కుట్రలకే ఈ ప్రభుత్వం పరిమితమవుతోందన్నారు.

# గిరిజనులు సంతోషంగా జరుపుకునే తీజ్ ఉత్సవాల్లో అహంకారంతో మాట్లాడిన గువ్వల.

- గిరిజనుల మధ్య గొడవలు సృష్టించాడు.
- గిరిజన యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రామావత్ సంతోష్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 26): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించిన అహంకారంతో గిరిజనులు ఆనందంగా జరుపుకునే తీజ్ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని గిరిజనుల మధ్య గొడవలు సృష్టించారని గిరిజన యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రామోజీ సంతోష్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇదే అహంకారపూరిత ధోరణి ప్రదర్శిస్తే అచ్చంపేట ప్రజలు నీ రాజకీయ భవిష్యత్తుకు సమాధి కడతారని,గత కొన్ని సంవత్సరాల నుండి గిరిజన తీజ్ ఉత్సవాలలో పాల్గొని మా గిరిజన సోదరులు సంతోషంగా జరుపుకునే కార్యక్రమంలో పాల్గొని ఇరువర్గాల మధ్య గొడవలు సృష్టించే దాడులకు ప్రోత్సహించిన గువ్వల బాలరాజ్ ఖబర్దార్ అని హెచ్చరించారు. ఆదివారం గిరిజనుల తిజ్ ఉత్సవాల ముగింపు ర్యాలీ లో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ పాల్గొని ప్రశాంతంగా జరుగుతున్న ఉత్సవాలలో అలజడి సృష్టించడానికి ప్రయత్నించడం సబబు కాదని హితవు పలికారు.గత పది సంవత్సరాల కాలంలో నువ్వు చేసినటువంటి అరాచకాలతో గిరిజన ప్రజలు మరియు ఇతర వర్గాల ప్రజలు కూడా భయభ్రాంతులకు గురైయినారు.ఇప్పుడిప్పుడే స్వేచ్ఛ వాతావరణం లో అచ్చంపేట ప్రజలు ఉంటే ఓర్వలేక ప్రజల మధ్య చిచ్చులు పెట్టి నీ రాజకీయ వబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తున్నావన్నారు.

గువ్వల ఇలాగే ప్రవర్తిస్తే ప్రజలు అచ్చంపేటలో అడుగుపెట్టనివ్వరనే విషయాన్ని స్పష్టంగా గుర్తు పెట్టుకోవాలన్నారు.నల్లమల ముద్దు బిడ్డ డా చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు స్వేచ్ఛాయుత స్వాతంత్రంగా జీవిస్తున్నారని,గత పది సంవత్సరాలలో అచ్చంపేటలో ఒక నియంతలాగా పాలించిన గువ్వల బాలరాజు అహంకారానికి గోరి కట్టిన ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఈ ప్రాంత ప్రజలను అందరినీ కలుపుకొని పోతూ ఇప్పుడిప్పుడే ప్రజలు స్వేచ్ఛాయుతంగా ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్న మా ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ ,ఓటమి జీర్ణించుకోలేక ఇంకా అహంకారపూరితమైన ధోరణి ప్రదర్శిస్తున్న గువ్వల బాలరాజ్ ఖబర్దార్ ఇదే నీకు చివరి అచ్చంపేట కార్యక్రమం అవుతుందని అన్నారు. ఇలాగే ప్రవర్తిస్తే అచ్చంపేట పోలిమేరలో కూడా అడుగుపెట్టలేవని విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రాజేందర్ స్వామి, రమేష్, తరుణ్ ,వెంకటేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 26: చేర్యాల మున్సిపాలిటీలోని 11వ అంగన్వాడి కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు అంగన్వాడి ఉపాధ్యాయురాలు తాటిపాముల కృష్ణవేణి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలను గోపికల రూపంలో దుస్తులతో,కృష్ణుని వేషధారణ తో ముస్తాబు చేసి అట పాటలతో అలరింప చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు చిన్నతనం నుంచే పండుగలు సంస్కృతి సంప్రదాయాల పట్ల మక్కువ పెంపొందించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు అలంకరించిన వేషధారణను చూసి ఆనందపడ్డారు. అలాగే సంప్రదాయ చిన్ని కృష్ణుల చేత ఉట్టి కొట్టించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఇచ్చేటువంటి గుడ్డు, పాలు, పుస్తకాలు, పెన్సిళ్లు వాటి పై వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు ఉన్నారు.

# శ్రీ కోటేశ్వర స్వామి ని దర్శించుకున్న జిల్లా జడ్జి నారాయణ



తెలంగాణ కెరటం 26 ఆగష్టు దర్మపురి నియ్షెజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ని దర్శించుకున్న జిల్లా జడ్జి నారాయణ జడ్జి నారాయణను ఆలయ ఈ ఓ కాంతరెడ్డి అర్చకులు నాగరాజుశర్మ సంజెయ్ శర్మ లా అద్వర్యంలోని అర్చక బృందం ఆలయ సంప్రదాయకంగా స్వాగతం ఫలికి పూజలు అబిషేఖాలు జరిపించారు అనంతరం ఆలయ ఈ ఓ కాంతరెడ్డి జడ్జి నారాయణను స్వామి వారి శేశవస్త్రంతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది లక్ష్మన్ అర్చకులు తదితరులు పాల్గోన్నారు

# రాధాకృష్ణ మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ (ఆగస్టు 26) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణ మున్సిపల్ పరిధి శ్రీ రాధాకృష్ణ మందిరంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వెళ్లి ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిర నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భూమన్న, కళ్యాణ్ అశోక్, సాయి, చరణ్ పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

- వేషధారణలతో విద్యార్థుల సందడి




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 26: చేర్యాల విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే విశ్వహిందూ పరిషత్ 60వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ధ్వజారోహణం చేయడం జరిగింది. అంతకు ముందు అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని పల్లకి సేవ తీసారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ సంఘ సభ్యులు స్థానిక వాసవి గార్డెన్ లో ప్రత్యేక మండపం ఏర్పాటు చేసి స్వామివారికి అభిషేకం, అర్చనలు చేశారు. అనంతరం గోమాత పూజలు చేశారు. చిన్నారులు కృష్ణుడి, గోపిక వేషధారణలో పాల ఉట్ల కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులు వేసిన బాలకృష్ణుడు, గోపికలు, రాధ, రుక్మిణి, సత్యభామ, యశోద వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులు వేసిన వేషధారణలు అలరించాయి. చిన్నారులతో చూడ ముచ్చటగా గోపిక, వేషధారణలో కోలాటాలు, నృత్య ప్రదర్శనలు చేయించారు. వారికీ బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విశ్వ హిందూ పరిషత్ వారు మాట్లాడుతూ.. కృష్ణభగవానుని జన్మదినం ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతీ సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మంగళగిరి రాజా మాట్లాడుతూ. కృష్ణాష్టమి యొక్క విశిష్టతను, కృష్ణుని జన్మ వత్తాంతం, బాల్యం నుంచి కంస వధ తదితర అంశాలను ఆయన వివరించారు. అలాగే మోక్షం, యోగం, జ్ఞానం, భక్తి వంటి పవిత్రమైన అంశాలతో మనకు కష్ణ గీత ద్వారా అందించిన భగవద్గీత ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల వెంకన్న, జిల్లా అధ్యక్షులు పాములపర్తి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పాములపర్తి గీత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బుస్సా నరేష్, రెండు జిల్లాల విభాగ సహాయ కార్యదర్శి రాజారామ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలను సన్మానించి బాలరాముని ఫోటో జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదం ఏర్పాటు చేయగా భక్తులు స్వీకరించారు.

# కేరళ ఎక్స్ప్రెస్‌కు తప్పిన ముప్పు

తిరువనంతపురం– ఢిల్లీ వెళ్తున్న కేరళ ఎక్స్‌ప్రెస్‌కు పెద్ద ముప్పు తప్పింది. తెలంగాణలోని ఖమ్మం జిల్లా పాపటపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని ట్రాక్‌పై సోమవారం ట్రైన్(12625) వచ్చే సమయంలో ఓ వ్యక్తి బైక్ వదిలేసి పారిపోయాడు. వంద కి.మీ. వేగంతో ప్రయాణిస్తున్న రైలు బైక్‌ను కొంతదూరం ఈడ్చుకెళ్లడంతో పూర్తిగా ధ్వంసమైంది. అయితే రాపిడి జరిగినా బైక్‌లోని పెట్రోల్‌కు మంటలు అంటుకోకపోవటంతో పెను ప్రమాదం తప్పింది.

# అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత






తెలంగాణ కెరటం ఆగస్టు 26 (కౌటాల) రెబ్బెన : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం తక్కలపల్లి బస్టాండ్ సమీపంలో గల ఎకో బిడ్జి వద్ద పశువులను పట్టుకున్నట్లు రెబ్బెన సిఐ చిట్టిబాబు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోనీ రాజనందగొవ్ లో లోడ్ చేసుకొనీ కర్ణాటక రాష్ట్రం లోని కోలార్ కు తరలిస్తున్న పశువుల వ్యాన్ సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఏకో బ్రిడ్జి వద్ద నిలిపి ఉండగా అటువైపుగా వెళుతున్న బ్లూ కోల్డ్ కానిస్టేబుల్ వాహనం అక్కడికి వెళ్లి ఐచర్ వ్యాన్ ను పరిశీలించగా అందులో అక్రమంగా తరలిస్తున్న ఆవులు ఎద్దులు ఉండడంతో కానిస్టేబుల్ వెంటనే రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ కు సమాచారం అందించారు. సమాచార అందుకున్న ఎస్ఐ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా 24 పశువులు ఉండగా అందులో 3 ఎద్దులు, 21 అవులు అందులో 9 ఆవులు మృతి చెంది ఉన్నాయి. 9 మృతి చెందిన అవులను పశువుల డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేశారు. మిగిలిన 15 పశువులను గోశాల కు తరలించి, ఐచర్ వ్యాన్ ను సీజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. డ్రైవర్ తమిరసన్ మరియు ఇంకొక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తదుపరి విచారణ కొనసాగు తుందని పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా పశువులు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెబ్బెన సిఐ చిట్టిబాబు హెచ్చరించారు.

# నరసింహ గౌడ్ ను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ కెరటం మక్తల్ ప్రతినిధి. మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి.నర్సింహ గౌడ్ కుమారుడు అమృత్ గౌడ్ (24)తమిళనాడులో జరిగినరోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని, మాజీ మంత్రి డాక్టర్ V. శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు పరామర్శించిన వారిలో, రాజేశ్వర్ గౌడ్ , ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్. మాజీ మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు మహబూబ్నగర్, కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి జుట్ల శంకర్, అశోక్ గౌడ్,మరియు తదితరులు పరామర్శించారు

# దుబ్బాక పట్టణంలో వాహనాల తనిఖీ



దుబ్బాక:ఆగస్టు26,(తెలంగాణ కెరటం) సిద్ధిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో దుబ్బాక సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై గంగరాజు దుబ్బాక సిబ్బంది మరియు సర్కిల్ పరిధిలోని భూంపల్లి, మిరుదొడ్డి.సంబంధించిన సిబ్బంది కలిసి నాకా బంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఎక్కువగా వాహనాల రద్దీ ఉన్న ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. దొంగతనాల నివారణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణ మరియు అనుమానాస్పద వ్యక్తుల మరియు వాహనాల పట్ల నిగ పెంచడం కోసం ఈ కార్యక్రమం జరిగిందన్నారు. ఇందులో ప్రత్యేకంగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలకు జరిమానా విధించడం మరియు మైనర్ డ్రైవింగ్ మరియు వాహనాలకు సంబంధించి సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండని వాటికి జరిమానా విధించడం జరిగిందన్నారు. సోమవారం రోజున డ్రైవ్ లో భాగంగా ఆరుగురు వ్యక్తులపై డ్రంకన్ డ్రైవ్ కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు.

# పాము కాటుతో వ్యక్తి మృతి.. దుస్తుల్లో దాగి ఉన్న విషసర్పం

బీహార్‌లోని బెగుసరాయ్ జిల్లా కుంభీ గ్రామంలో తాజాగా షాకింగ్ ఘటన జరిగింది. ఆవుకు మేత సేకరిస్తున్న సమయంలో ధర్మవీర్ యాదవ్ (41) అనే వ్యక్తి పాము కాటు వేసింది. ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో ఆయన చనిపోయాడు. అయితే ఆయన దుస్తుల్లో ఆ పాము 16 గంటల పాటు దాగి ఉంది. ధర్మవీర్‌కు అంత్యక్రియల సమయంలో చితికి మంటలు పెడుతుండగా పాము కనిపించింది. పామును గ్రామస్థులు వెంటనే చంపేశారు.

# శ్రీ కృష్ణుని పూజా , శోభ యాత్రలో పాల్గొన్నా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి







తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 27 శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పరిగి పట్టణంలో నిర్వహించిన శోభాయాత్రలో మరియు వేణుగోపాలస్వామి ఆలయం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మాజీ మార్కెట్ చైర్మన్ సురేందర్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ కౌన్సిలర్,కృష్ణ హరికృష్ణ ఆకారపు రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా శ్రీ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 131 వ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 27 పరిగి పట్టణ కేంద్రంలో శ్రీ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి వారి సేవలను కొనియాడిన పురపాలక చైర్మన్ శ్రీ ముకుంద అశోక్ కుమార్ ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజం రాజ్య ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక,తెలంగాణ ముదిరాజ్ మహాసభ తొలి అధ్యక్షులు హైదరాబాద్ తొలి మేయర్ పిక్టోరియల్ ఆఫ్ హైదరాబాద్ పుస్తక రచయిత శ్రీ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవలు చిరస్మరణీయమన్నారు ఈ కార్యక్రమంలో దోమ రామచంద్రయ్య ముదిరాజ్ కృష్ణ ముదిరాజ్ సత్యనారాయణ ముదిరాజ్ నాగేశ్వర్ ముదిరాజ్ మాణిక్యం ముదిరాజ్ నారాయణ ముదిరాజ్ పర్షమని బాబు అశోక్ ముదిరాజ్ ముదిరాజ్ మైపాల్ ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ బంధయ్య ముదిరాజ్ నర్సింలు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమించిన, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మోర్తాడ్ మండల ఉద్యమకారుల సంఘం నాయకులు కోరారు. సమావేశంలో అధ్యక్షులు దశరథ్, ఏం. గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి డి. బాబురావు, సలహాదారులు మల్లూరి రాజారాం. తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్ లలో మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,26 : పట్టణ ప్రజల ఫిర్యాదుల మేరకు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశానుసారం పట్టణంలో పలు రెస్టారెంట్ లలో మున్సిపల్ అధికారులు సోమావారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిల్వ ఉంచిన, కుళ్ళిపోయిన ఆహార పదార్థాలను స్వాధీన పరుచుకొని డంపింగ్ యార్డ్ లో గుంత తీసి పూడ్చి పెట్టారు. పరిశుభ్రత పాటించని యజమానులకు 32 వేల రూపాయలు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ పట్టణంలో రెస్టారెంట్ లు నిర్వహించే యజమానులు ప్రస్తుత వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని, అంటూ వ్యాధులు ప్రబలకుండా, పరిశుభ్రతను పాటించాలని, నాణ్యమైన, పరిశుభ్రమైన తాజా ఆహారాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. లేని పక్షంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, భారీ మొత్తంలో జరిమానాలు విధించడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, మున్సిపల్ సిబ్బంది జగ్గల్ల రమేష్, సానిటర్ జవాన్ లు చిట్యాల గంగరాజ%శీ%, చిట్యాల రమేష్ , చిట్యాల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# పోలీసు కళాబృందం అవగాహన కార్యక్రమం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 26: జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కళా బృందం వారు అల్లదుర్గ్ సర్కిల్ అల్లాదుర్గ్ పోలీసు స్టేషన్ పరిధిలోని కేజీబీవీ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని పోలీసు కళా బృందం సభ్యులు పాటలు, మాటలతో విద్యార్దులకు వివరించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలు,గిఫ్ట్ లు వచ్చాయని,మీరు లక్కీ డ్రా లో గెలుపొందారని, ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతాయని మోసం చేయడం జరుగుతుంది. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ పేరు మీద మా యాప్ లో లోన్ వచ్చిందని లేదా మీకు %ు=% కోడ్ పంపించి దానిని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్పిన యెడల నమ్మకండి. అది సైబర్ మోసం అని తెలుసుకోండి. ఇంటర్నెట్లో ఓటీపీ నంబర్ గానీ బ్యాంక్ కార్డ్స్ నంబర్ గానీ ఎవరికీ పంపవద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 87126 57888 కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గంజాయి మొదలగు మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగం వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని, కొంతమంది యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను(డ్రగ్స్) విక్రయిస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని తెలిపారు. అలాంటి నేరస్తులతో పాటు,మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తులకు చట్టపరమైన శిక్షలు తప్పవని, సమాజంలోని మనందరం కలిసికట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సంకల్పాన్ని పోలీసు కళాబృందం వారు తెలియజేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు అమ్మకాల సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ కు గానీ, జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 87126 57888 కి గానీ దగ్గర లోని పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని అన్నారు. బాల్య వివాహాల వలన అనేక అనర్థాలు జరగుతున్నాయని, ఎవరూ బాల్య వివాహాలు చేసుకోవద్దని, ఎవరైనా అలా చేయాలని ప్రయత్నించినచో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్-1098 కు ఫోన్ చేయాలని కోరారు. అలాగే యువత సామాజిక మాధ్యమాలు, మొబైల్ ఫోన్లు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలియజేస్తూ మైనర్లు, లైసెన్సు లేనివారు, మద్యం తాగినవారు ఎలాంటి వాహనం నడిపకూడదని, రోడ్డు ప్రమాదాల వలన అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వాటిని మనందరం నివారించేందుకు కృషి చేద్దామని తెలిపారు. రకరకాల పద్ధతులలో మాయమాటలు చెప్పి పిల్లలను, అమ్మాయిలను,యువతను, మహిళలను అక్రమ రవాణా చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి అనుమానితులు ఉంటే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్-100కు ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. మన జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత, బాలబాలికలు గొప్పగా చదువుకుని ఎదగాలనీ పోలీసు కళాబృందం సభ్యులు పాటలతో, మాటలతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్లదుర్గ్ ఎస్.ఐ ప్రవీణ్ రెడ్డి,పోలీసు కళా బృందం సభ్యుడు సురేందర్ పాల్గొన్నారు.

# ఆది బసవేశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించిన జుక్కల్ ఎమ్మెల్యే




తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 26 కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలోని ఆది బసవేశ్వర దేవాలయంలో సోమవారం నాడు శ్రావణమాసం పురస్కరించుకొని జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిచ్కుంద మఠాధిపతి సోమయ్య అప్ప గారిని కలిసి జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లను ఆక్రమిస్తున్నా రాంకి ?



కాప్రా/ జవహర్ నగర్, ఆగస్టు 26 (తెలంగాణ కెరటం) : జవహర్ నగర్ ప్రాంత ప్రజలకు పెను శాపంగా మారిన 'కంపుకొండ' రాంకీ డంపింగ్ యార్డ్, రాంకీ ఆగడాలకు హద్దు అదుపు ఉండదు?.. నిబంధనలను వీరు అస్సలే చెల్లవు!. ప్రజల ప్రాణాలంటే వీరికేమాత్రం లెక్కేలేదు. తాజాగా చెన్నాపురం నుండి తిమ్మాయిపల్లికి వెళ్లే ప్రధాన రహదారి పైకి ముందుకొచ్చి ప్రహరీ నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఇంత జరుగుతున్నా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, మేయర్, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. పేదల ఇళ్లపై జేసీబీ లతో దాడులు చేసి.. అక్రమాలపై ఉక్కుపాదం మోపామని చెప్పుకునే రెవెన్యూ యంత్రాంగం ఇటు వైపు కన్నెత్తి చూడకపోవడం పై ఆంతర్యం ఏమిటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది వెంటనే చొరవ తీసుకొని జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి, ప్రధాన రహదారిని కాపాడాలని స్థానికుల వేడుకోలు.

# వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 26): వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలనీ బల్మూర్ ఎస్ ఐ గురుస్వామి అన్నారు. సోమవారం బల్మూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ గురుస్వామి మాట్లాడుతూ టు వీలర్ నడిపే వాహన దారులు తప్పని సరి డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు హెల్మెట్. ఆర్సి. ఉండాలని.డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ కుటుంబాన్నీ దృష్టిలో పెట్టుకొని డ్రైవింగ్ చేయాలనీ కోరారు.

అదే విధంగా మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కేసులతో పాటు జైల్ శిక్ష పడుతుందని కోరారు. గ్రామాలలో నాటుసారా అమ్మితే వెంటనే సమాచారం అందించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్త గా ఉండాలని. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నాను. ఓ టీ పీ చెప్పండి అంటూ అడిగిన వెంటనే అటీ నంబర్ పోలీస్ లకు తెలియ జేయలని సూచించారు.

మాదక ద్రవ్యాలు డ్రంక్స్ ఎక్కడైనా వాడినట్లు తెలిస్తే తెలియజేయాలని కోరారు.

# వైభవోపేతంగా శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు.




కాప్రా / జవహర్ నగర్, ఆగస్టు 26 (తెలంగాణ కెరటం) జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్పొరేషన్ పరిధిలోని శ్రీ మల్లన్న యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ హాజరై వారు మాట్లాడుతూ, కృష్ణుడు సర్వాంతర్యామి అని, శ్రీకృష్ణుడి లీలలు అమోఘమని, అసమాన్యమని, శ్రీకృష్ణుని బోధనలు శ్రీకృష్ణుని సూక్తులతో ప్రజలందరూ భక్తి మార్గంలో పయనించాలని తద్వారా ప్రపంచ శాంతిని సాధించవచ్చునని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు సకల ప్రాణులను కాపాడే భగవంతుడని, తన చల్లని చూపు మనపై ఉండాలని కోరినట్లు తెలిపారు.

అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు గొడుగు వేణు, మేక లలిత యాదవ్, కృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, మల్లన్న యాదవ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ 26 ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఆయా మండలాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు ధరించి ఊయలలు ఊగుతూ, ఉట్టి కొడుతూ, నృత్యాలు చేస్తూ అలరించారు. చిన్న పిల్లల ఆటపాటలు అందరిని ఆకర్షించాయి. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా సోమవారం కంగ్టి ,తడ్కల్ ఆయా దేవాలయాలు, నివాసాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు. ఈసందర్భంగా కంగ్టి శ్రీ విఠలేశ్వర దేవాలయం , వివిధ దేవాలయాలు, నివాసాల్లో ఉదయం నుంచి అర్చకులు అభిషేకాలు, వస్త్రాలంకరణ, వివిధ రకాల పుష్పాలు, తులసీ మాలలతో అందంగా అలంకరించారు. అనంతరం శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా చిన్నారులు శ్రీ కృష్ణ, రాధ, గోపికల వేషధారణలు వేశారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ప్రతీ పండగకు సంబంధించి వాటి ప్రాముఖ్యత పిల్లలకు తెలిసేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

# పిట్లం ఆర్య సమాజం ఆధ్వర్యంలో ఇంటింటా యజ్ఞం



తెలంగాణ కెరీటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 26 కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ఆర్య సమాజం ఆధ్వర్యంలో శ్రావణమాసం పురస్కరించుకొని ఇంటింటా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు ఆర్య సమాజం అధ్యక్షుడు పడిగెల విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం నాడు పిట్ల మండల కేంద్రానికి చెందిన చెవుల శ్రీనివాస్ స్వగృహంలో 22వ రోజు యజ్ఞం నిర్వహించినట్లు ఆర్య సమాజ%శీ% అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ శ్రీనివాస్, సనపుల దత్తు, కొండ రామస్వామి, చిట్యాల శ్రీనివాస్, చిలువేరు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం రామేశ్వర ఆలయంలో అర్చనలు అభిషేకాలు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 26 కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని చెరువు కట్ట వద్ద గల రామేశ్వరాలయంలో అభిషేకాలు అర్చనలు నిర్వహించినట్లు అలయ పూజారి గంగన్న పంతులు తెలిపారు. శ్రావణమాసం పురస్కరించుకొని ఆకుల పూజ అన్న పూజ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కుమ్మరి భూషణ్ రెడ్డి మరియు గొల్ల సాయిలు అన్నప్రసాద వితరణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం. ఏ గ్రామంలోనైనా రైతు రుణమాఫీ జరిగిందా.

- మక్తల్ లో యదేచ్ఛగా వండ్రు మట్టి ఇసుక దందాలు.
- దీనికి ఎవరిచ్చారు అనుమతులు.
- ఎం పి .డి కే అరుణమ్మ.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. ఎన్నికలు ఇచ్చిన ఆరు వాగ్దానం అమలు చేయడానికి చేతకాక రైతులు. ప్రజల నుండి వచ్చిన వ్యతిరేకతను దృష్టిని మరల్చేందుకే ప్రజలను హైరానా పెట్టేందుకు హైడ్రా కూల్చి వేతలు అని.పార్లమెంట్ సభ్యురాలు డికే అరుణమ్మ అన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడానికి నిదులు లేక ఐదేళ్ల కాలపరిమితి సరిపోదని ఆమె ఎద్దువా వేశారు. సోమవారం మక్తల్ ట్యాంక్ బండ్ పై చిట్టెం నర్సిరెడ్డి విగ్రహ పునప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన ఎం పి . బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ ఎంపిక చేసిన కొంతమంది కి చెందిన భవనాల కూల్చివేత హైడ్రామా చేశారనీ ప్రస్తుతం అదే బాటలో రేవంత్ రెడ్డి పాలనలో తేడా ఏమీ లేదని అన్నారు. అందుకే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తిరగబడుతున్నారని, రెండు లక్ష ఎన్నికలు ఇచ్చిన వాగ్దానం 8 నెలల తర్వాత కూడా ఇప్పటికి 20% కూడా పూర్తి చేయలేదని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా ఏ గ్రామంలోనైనా కనీసం రైతుల రుణమాఫీ జరిగింది అనడానికి ఒక్క గ్రామాన్ని అయినా చూపమనండి అని వారు అన్నారు .రైతుబంధు ఆసరా ఉద్యోగ నియామకాలు. ఇందిరమ్మ ఇల్లు రుణమాఫీ అమలు చేయడానికి నిధులు లేక రోజులనే గడిపేస్తున్నారని అన్నారు, చేరువలో ఉన్న విలువైన నల్ల మట్టి దోపిడి చెస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా హైడ్రా చేపట్టడం విడ్డూరం గా ఉంది అని అన్నారు. చేరువులో నల్ల మట్టి రైతుల పొలాలకు చేరాలి సారవంతమై భూమిలో పంటలు పండించుకోని రైతులు బాగుపడే లా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని.చేరువుల్లో నల్ల మట్టి. వాగులో అక్రమ ఇసుక వ్యాపారంలో వచ్చి లాభాలో బాగాల కోసం కార్యకర్తలు నాయకులు కుమ్ములాడు కుంటున్నారని ఆమె అన్నారు. మరి ముఖ్యంగా మక్తల్ పెద్ద చెరువులో పరిసర గ్రామాలలో యదేచ్ఛగా ఇసుక వండుమట్టి తరలిస్తుంటే అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారా లేక ఏదైనా మామూలు తీసుకుంటున్నారా అని అనుమానం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించకుంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య. బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి. ఎంపిటిసి బలరాం రెడ్డి. సోమశేఖర్ గౌడ్. బాల్చడి మల్లికార్జున్. కర్ని స్వామి. రాజశేఖర్ రెడ్డి. నరసింహారెడ్డి. కల్లూరి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,26 : అలయన్స్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అలై డి.బాలగంగాధర శాస్త్రి జన్మదినం సంధర్భంగా సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ అడ్వైజర్ అలై కటుకం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అలై బాలగంగాధర శాస్త్రి మన జిల్లా నుండి ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ స్థాయికి చేరుకోవడం గర్వకారణమని అన్నారు. అలయన్స్ క్లబ్ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అలయన్స్ క్లబ్ జగిత్యాల జిల్లా గవర్నర్ ఆలై కటుకం సురేందర్ మాట్లాడుతూ అలయన్స్ క్లబ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, మరిన్ని సేవా కార్యక్రమాలు అందరి సభ్యుల సహకారంతో చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ కోరుట్ల అధ్యక్షుడు గోనె శ్రీహరి, సెక్రటరీ కట్కం మల్లికార్జున్, ట్రెజరర్ క్యాతం ప్రసాద్, సభ్యులు రుద్ర సుధాకర్, రాచెర్ల రమేశ్, గోనె రాజేశ్ ఖన్నా, ద్యావనపెల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ చెరువు శిఖంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలి

– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 26: నాగపురి గ్రామ రెవెన్యూ శివారు కొండ (నల్ల) పోచమ్మ చెరువు శిఖంలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాగపురి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 831లో కొండపోచమ్మ చెరువు 22.02 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నది. ఈ చెరువుకు వందలాది ఎకరాల ఆయకట్టు ఉన్నది. కొండపోచమ్మ చెరువు శిఖంలో కొందరు అక్రమార్కులు ఖబ్జా చేసి నిర్మాణాలు చేశారని ఆరోపించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు గ్రామస్థులు పలుమార్లు పిర్యాదు చేసినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్నారు. చెరువు శిఖం ఖబ్జా విషయం పై రెవెన్యూ, ఐబీ అధికారులకు ఎన్నో సార్లు పిర్యాదు చేసిన అధికారులకు కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. చెరువు రక్షణ కోసం వెళ్ళిన గ్రామస్తులపై ఖబ్జా దారులు అనేక కేసులు పెట్టారని, హైడ్రా తరహాలో చెరువు శిఖంలో అక్రమ నిర్మాణాలను తొలగించి చెరువు శిఖం భూమిని కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 26: మెదక్ ఎస్టిఎస్సి బిసి మైనార్టీ వర్గాల వారిని కులాలను విడదీయద్దు అంటూ సోమవారం ఎస్ ఎస్ ఎం బి ఎం మహాసేన జాతీయ రాష్ట్ర కొంగర అనిల్ కుమార్ పిలుపు మేరకు సెప్టెంబర్ 27న చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని మెదక్ జిల్లాలో పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు గరుగుల నర్సింలు మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు మోతే భుజంగం మెదక్ టౌన్ అధ్యక్షుడు వడ్ల సల్మాన్ రాజు, వెల్దుర్తి మండల అధ్యక్షుడు పోచయ్య, హవేలీ ఘనపూర్ మండల అధ్యక్షుడు దేవదాస్,శంకరంపేట మండల ఉపాధ్యక్షుడు శ్రీమాన్ శ్రీ లారీ,సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడుతలారి నర్సింలు, ఉపాధ్యక్షుడు దండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నరసింహ గౌడ్ ను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ కెరటం మక్తల్ ప్రతినిధి. మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి.నర్సింహ గౌడ్ కుమారుడు అమృత్ గౌడ్ (24)తమిళనాడులో జరిగినరోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని, మాజీ మంత్రి డాక్టర్ %౦%. శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు పరామర్శించిన వారిలో, రాజేశ్వర్ గౌడ్ , ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్. మాజీ మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు మహబూబ్నగర్, కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి జుట్ల శంకర్, అశోక్ గౌడ్,మరియు తదితరులు పరామర్శించారు

# శ్రీ యశోద షుగర్ మరియు దంత వైద్యాశాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ...




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26: కామారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ యశోద షుగర్ మరియు దంత వైద్యాశాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్...

# గతంలో పోగొట్టుకున్న సెల్ఫోన్లను బాధితులకు అప్పగించిన పోలీసులు.




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26: కామారెడ్డి జిల్లా కేంద్రంలో ని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి వాటిని బాధితులు జయరాం రెడ్డి, గ్రామం కొండాపూర్, రాగుల రాజు గ్రామం లింగాపూర్, గుర్రాల సత్తయ్య గ్రామం బీబీపేట వారికి పోగొట్టుకున్న సెల్ఫోన్లను అందజేయడం జరిగిందని బాధితులు తెలిపారు.

# కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎం ఆర్ ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణి...





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26: కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్అలీ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్) చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న( సిఎంఆర్ఎఫ్) ఫైళ్లను ముఖ్యమంత్రితో మాట్లాడి కామారెడ్డి నియోజకవర్గంలో దాదాపు 300 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు ఎవరు పంచారు అనేది ముఖ్యం కాదు ఎవరు మంజూరు చేయించారనేది ముఖ్యమన్నారు మేము బేశ జాలాలకు వెళ్ళమని పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గం ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు అలాగే ఈరోజు రుణమాఫీ పై కొన్ని ఫిర్యాదులు వస్తున్నాయి కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకుల్లో పోడు భూములు అసైన్మెంట్ భూములపై రుణాలు రద్దు కాలేదని అంటున్నారు దీనిపై షబ్బీర్ అలీ వెంటనే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి తో మాట్లాడారు ఎవరు కూడా అధైర్యపడవద్దని అందరి రుణాలు మాఫీ జరుగుతాయని మూడో విడత రెండు లక్షల రుణమాఫీ కూడా మొదలైందని తెలిపారు ఎవరికి రుణమాఫీ జరగలేదు వారందరూ తమ తమ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా అందరికీ రుణ మాఫీ జరిగేలా చూస్తాను అన్నారు...

# ఎవరి పైరవి లేకుండా పోలీస్ స్టేషన్ కు స్వచ్ఛందంగా వచ్చి ప్రజలు సేవలువినియోగించవచ్చు.



ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవచ్చు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ,సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారివారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# బీజేపీలో అసలేం జరుగుతోంది ?.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 26: తెలంగాణ బీజేపీ రాజకీయాలు గతానికి భిన్నంగా తయారు అవుతున్నాయి.అసెంబ్లీ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సానుకూల ఫలితాలను సాధించి ఊపు మీదున్న బీజేపీ,ఆజోష్ ను కంటిన్యూ చేయలేకపోతోంది. ఎమ్మెల్యేలకు రాష్ట్ర నాయకత్వానికి మధ్య గ్యాప్ క్రమంగా పెరిగిపోతుందన్న ప్రచారం జరుగుతున్నా నేపథ్యంలో మరో వ్యవహారం హాట్ టాపిక్ అవుతోంది. బీజేపీ కార్యాలయంలో నిర్వహించే ప్రెస్ మీట్లపై రాష్ట్ర నాయకత్వం ఆంక్షలు విధించినట్లు ప్రచారం జరుగుతోంది. ఎంపీలు,ఎమ్మెల్యేలు ఎవరైనా సరే మీడియా సమావేశం ఏర్పాటు చేయాలంటే పార్టీ మీడియా ఇంచార్జ్ అనుమతి తీసుకోవాల్సిందేనని ఆదేశాలు ఇచ్చినట్లుగా పార్టీ వర్గాలు అంటున్నాయి. లేదంటే పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టడానికి వీలు లేదు. అసలెందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఈ నిర్ణయం తీసుకుంది..? అని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే , కొన్ని విషయాల్లో ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలతో జాతీయ స్థాయిలో బీజేపీ విమర్శలు ఎదుర్కొనేలా ఉందని, ఒక్కో నేత ఒక్కో మాట మాట్లాడుతుంటే పార్టీకి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయన్న ఉద్దేశంతోనే కిషన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని పార్టీ వర్గాలంటున్నాయి.ఇటీవల మేఘా కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేస్తే..బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి మేఘా సంస్థ తప్పిదాలపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. సుంకిశాల ప్రాజెక్టు గోడ కూలితే మీడియాను తీసుకెళ్లి మరీ చూపించి, కాంట్రాక్టు సంస్థ తప్పిదాలను ఎత్తిచూపారు. అయితే, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మేఘాకు అక్కడి ప్రభుత్వాలు పలు ప్రాజెక్టులు అప్పగించడంతో.. ముందుగా మేఘాపై బీజేపీ ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలనే డిమాండ్ తో కమలనాథులు డిఫెన్స్ లో పడాల్సి వచ్చింది. హైడ్రా విషయంలోనూ అంతే. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హైడ్రాను శభాష్ అంటూ కీర్తించగా, మరో ఎంపీ ఈటల మాత్రం ప్రతిరోజు విమర్శిస్తున్నారు. ఎంపీ రఘునందన్ రావు స్టైలే పూర్తిగా డిఫరెంట్. వీరి పరిస్థితి ఇలా ఉంటే కొందరు ఎమ్మెల్యేలు అసలు పార్టీ ఆఫీసు వైపే రారు. ఇలా చాలా అంశాల్లో ఎమ్మెల్యేలు–రాష్ట్ర నాయకత్వం చేస్తోన్న వాదనకు పొంతన ఉండటం లేదు. ఈ క్రమంలోనే బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రెస్ మీట్లపై ఆంక్షలు విధించిందని చర్చ సాగుతోంది. కానీ పార్టీ నేతలపైనే ఇలాంటి ఆంక్షలు పెట్టడం, పైగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలా చేస్తే%ా% బీజేపీ లో ప్రశ్నించే వారు ఎవరుంటారు? అన్న అసంతృప్తి కూడా వ్యక్తమవుతోంది.

# ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి



తెలంగాణ కెరటం,26, మందమర్రి మందమర్రి పట్టణంలోని రాజీవ్ నగర్ కి చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి సొన్నాయిల చిన్నయ్య తండ్రి పోషం , వయసు. 70 సం. కులం: మంగలి , అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా తాగుడుకు బానిస అయ్యాడు, అదేవిధంగా తన ఇద్దరు కొడుకులకు ఎలాంటి పనులు లేక తన కుటుంబం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నదని, నిన్న అనగా తేదీ ఆదివారం రోజున సాయంత్రం పూట మద్యం తాగి ఇంట్లో తన భార్యతో గొడవపడి తన పడకగదిలో చున్నితో ఉరి వేసుకున్నాడు, గమనించిన తన భార్య మరి కుటుంబ సభ్యులు వెంటనే అతడిని కిందికి దించి స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోగా, అక్కడ విధులలో ఉన్న డాక్టర్ పరిశీలించి సోన్నాయిల చిన్నయ్య చనిపోయినట్టు నిర్ధారించినారు. ఇట్టి విషయంపై మృతుని పెద్ద కొడుకు ఆయన సొన్నాయిల రమేష్ వయసు 46 సంవత్సరాలు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 131 వ జయంతి వేడుకలు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా పధాన ప్రతినిధి ఆగస్టు 26: కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ గారి 131 వ జయంతి వేడుకలు నర్సాపూర్ మండల్ సీతారాంపూర్ గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ నర్సాపూర్ మండల అధ్యక్షుడు కొన్ని నాగభూషణం ముదిరాజ్, గ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పులకంటి పెంటయ్య, అచ్చంపేట జయంతి వేడుకలు సీతారాంపూర్ ముదిరాజ్ సంఘ సభ్యులు ఇట్టి జయంతి వేడుకలు శ్రీశైలం, జోగు మల్లేశం ముదిరాజ్, చిన్న మల్లేశం ముదిరాజు, వడ్డేపల్లి బిక్షపతి ముదిరాజ్, పేర్ల పోచయ్య ముదిరాజ్, లక్ష్మణ్ లక్ష్మణ్ ముదిరాజ్, నరసింహులు ముదిరాజ్, జోగు భరత్ ముదిరాజ్,ఏర్ల భూమయ్య ముదిరాజ్, ఎనమకన్నె మల్లేశం ముదిరాజ్, జన్మల నర్సింలు ముదిరాజ్, వెల్మకన్య సంతోష్ ముదిరాజ్,గ్రామ మాజీ సర్పంచ్ గడ్డమీది లక్ష్మణ్, లక్ష్మయ్య, పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రం లో నే మొదటి (పిఎసిసిఎస్) సొసైటీ కామారెడ్డి జిల్లా కాచాపూర్ లో ఏర్పాటు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26: కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు అయిన( పి ఎ సి సి ఎస్ ) సొసైటీ,దీనికోసం ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్అలి షబ్బీర్ ఎంతగానో కృషిచేసి ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటు చేయించారు. గతంలో కాచాపూర్ లో సొసైటీ ఉండేది.అక్కడి రైతులు డిఫాల్ట్ కావడం వల్ల అక్కడ సొసైటీని గత పది సంవత్సరాల క్రితం రద్దయింది. అక్కడి రైతులను బస్వాపూర్ సొసైటీకి అటాచ్ చేశారు.దీంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదురుకున్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ధర్నాలు చేసి రోడ్లెక్కిన ఎంతో ప్రయత్నం చేసిన లాభం లేకుండా పోయింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత షబ్బీర్ అలీ ప్రత్యేక శ్రద్ధ వహించి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు తీసుకువెళ్ళి కాచాపూర్ గ్రామానికి సొసైటీ ఏర్పాటు చేయడం జరిగింది దీంతో రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తూ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో షబ్బీర్ అలీ ని ఘనంగా సన్మానించి గజమాలతో సత్కరించారు.

## బిజెపి సీనియర్ నాయకుడు కల్కి సాకేత్ ను పరామర్శ

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 26: మెదక్ బీజేపీ సీనియర్ నాయకులు కల్కి నాగరాజు పెద్ద కుమారుడు కల్కి సాకేత్ కాలికి గాయంతో శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకున్న బీజేపీ మెదక్ అసెంబ్లీ ఇంచార్జ్,నిజాంపేట్ మాజీ జెడ్పీటీసీ పంజ విజయ్ కుమార్ సోమవారం వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు.ఆయన వెంట బీజేపీ నాయకులు లోకేష్, శంకర్ గౌడ్,సుంకోజు రాజు,అల్లం మధు, ఆంకం శ్రీనివాస్,బుద్ది ఆంజనేయులు, పంజ బాబు, సిద్దారం రెడ్డి,గిరిగంటి బాబు, నవీన్,నరేందర్ తదితరులు ఉన్నారు.



## రామాయంపేట మూడవ వార్డులో నీటి నిల్వ ను జెసిబి సహాయంతో తీసివేస్తున్న మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 26: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,పుట్టి యాదగిరి రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని మూడో వార్డులోని హైదరాబాదు రోడ్డు నందు కాలనీలో నీటి నిలువ ఏర్పడినందున జెసిబి ద్వారా కాల్వ చేయించి ఆ యొక్క కాలనీ గుంతలలో మొరం నింపడం జరిగిందని చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ తెలిపారు.

## దుబ్బాకలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు







దుబ్బాక:ఆగస్టు26,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామ గ్రామాన కృష్ణాష్టమి వేడుకలు అంబరాన్నం%-తీ%టాయి. దుబ్బాక పట్టణంలోని శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని దుబ్బాక పట్టణంలోని గాయత్రి వివేకానంద విద్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్నారి విద్యార్థుల చేత చిన్ని కృష్ణుని వేషాధారణలో, గోపికమ్మల వేషధారణలో ముద్దులొలికే చిన్నారులు ఈ వేడుకలో పాల్గొని కోలాటాలు ఉట్టి కొట్టే కార్యక్రమాలలో పాల్గొన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలకు కృష్ణుడు గోపికల అవతారాలను వేసి అందంగా తయారు చేశారు. కృష్ణాష్టమి రోజు కావడంతో ఆలయాల్లో నూతన ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆలయాల్లో కృష్ణాష్టమిని పురస్కరించుకొని చిన్నారులు చేసిన నృత్యాలు అల్లరి పనులు అందరినీ ఆకట్టుకున్నాయి. చిలిపి పనులతో పాటు అల్లారి ముద్దుగా ఉన్న కృష్ణుడి అవతారంలో తయారుచేసిన చిన్నారులను చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు.

## సుజుకి సంస్థ కి చెందిన విద్యార్థుల బృందం బుజంపేటలో



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి ఆగస్టు 26 మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలో బుజరంపేట్ గ్రామపంచాయతీ మరియు వెంకటాపూర్ బి తెలంగాణ రాష్ట్రంలో మెదక జిల్లాలోని కౌడిపల్లి మండలంలోని బుజరంపేట్ గ్రామం సెలెక్ట్ కావడం బుజరంపేట్ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.సుజుకి సంస్థ కి చెందిన విద్యార్థుల బృందం బూజరంపేట్ గ్రామన్నీ సందర్శించడం జరిగింది. బుజరంపేట్ హనుమాన్ టెంపుల్ దర్శించుకోవడం జరిగింది తిలకం పెట్టి, హారతి ఇచ్చి,డీజే చప్పులతో గ్రామంలోకి వారిని ఘనంగా ఆహ్వానించడం జరిగింది. ఊరంతా పెద్దలతో,యువకులతో చిన్నారులతో , ప్రతీ ఒక్కరితో ఆటపాటలతో, నృత్యాలతో అలరిస్తూ ఆప్యాయంగా పలకరించడం జరిగింది.. గ్రామ పంచాయతీ దగ్గర పంచాయితీ కార్యదర్శి అధ్యక్షతన మీటింగ్ పెట్టి గ్రామస్తులందరితో ముఖాముఖి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి డ్వాక్రా సంఘం సభ్యులు లలిత ,సబిత, నాయికోటి లింగం, ఫీల్డ్ అసిస్టెంట్ వీరేశం, గోపాల్, అనిల్, కృష్ణ, సురేష్ మరియు అధిక సంఖ్యలో భుజరంపేట యువకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సభ్యత్వ నమోదు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి



హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం ప్రతినిధి ఆగస్టు 26 జమ్మికుంట పట్టణ నిర్మలాదేవి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిజెపి కార్యకర్త ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలా దేవి కార్యకర్తలకు సూచించారు. ఈరోజు జమ్మికుంట పట్టణ బీజేపీ అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యశాల జమ్మికుంటలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మల దేవి మాట్లాడుతూ ప్రతి ఆరు సంవత్సరలకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, సభ్యత్వ నమోదు చేయడం కార్యకర్త తన హక్కు భావించాలని తెలియజేశారు. ఇప్పుడు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ఆరు సంవత్సరాల వరకు మళ్లీ సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని కావున ప్రతి కార్యకర్త ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున సభ్యత్వం చేయించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తెలియజేస్తూ ప్రతి పోలింగ్ బూత్ లో 200 పైచిలుకు సభ్యత్వాలు అయ్యే విధంగా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పరిపాలన పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని, మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓట్లు, సీట్లు దానికి నిదర్శమని గుర్తు చేశారు. 11 కోట్ల పైచిలుకు సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి ఉన్నదని, గతంలో కంటే ఎక్కువ సభ్యత్వం నమోదు చేయాలని కార్యకర్తలకు సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలాదేవి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,పల్లపు రవి, ఠాగూర్ రాజేష్ ,కైలాస కోటి గణేష్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, తూడి రవిచందర్ రెడ్డి, కొమ్ము అశోక్, మోడం రాజు, బల్సుకూరి రాజేష్, ఠాగూర్ రాకేష్, గిరవేణి విజేందర్, గండికోట సమ్మయ్య, కొండ్లె నాగేష్, ఊడుగుల రవికుమార్, బూరుగుపల్లి రాము, ఉడుగుల రవికుమార్, ఎండి హబీబ్, ఉడుగుల మహేందర్, పొనగంటి రవీందర్, ముకుందం సుధాకర్, బచ్చు శివకుమార్, అప్పాల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, ఎర్ర వెంకటేష్, కన్నబోయిన బద్రి, నాగపురి విజయ్, యాంసాని సమ్మయ్య, తాళ్ల పెల్లి తిరుపతి, దార కృష్ణ, కేశ స్వరూప, కనుమల్ల లక్ష్మి, శ్రీవర్తి అఖిల్, బిమానదుని రోషన్, %ూా%.సృజన- రామస్వామి, సిరియాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ఏసిపి ఆధ్వర్యంలో పోలీసుల కాటన్ సెర్చ్

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ప్రజల రక్షణ మరియు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట వన్ టౌన పరిధిలోని ఇందిరమ్మ కాలనీ మరియు టూ టౌన్ పరిధిలోని కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ఎలాంటి పేపర్లు లేని 11 మోటార్ సైకిల్ వాహనాలను సీజ్ ఎలాంటి పేపర్లు లేని 17 మోటార్ సైకిళ్ళు, ఒక కారు, ఒక ఆటో సీజ్ 5000 రూపాయల ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు సీజ్ అనుమతి లేని బెల్ట్ షాప్ పై రైడ్ ?4,000 లిక్కర్ సీజ్ నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీ ప్రజలకు మరియు, డబుల్ బెడ్ రూమ్ ప్రజలకు రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపీ మధు మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈనెల జూలై 1 నుండి భారతదేశ వ్యాప్తంగా నూతన చట్టాలను అమలు చేయడం జరుగుతుందన్నారు ఈ చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠిన శిక్షలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీ టీఎస్ కాప్ అధునాతన యాప్ ద్వారా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా అనుమానితుల ఫోటో తీసి చెక్ చేయడం ద్వారా ఎవరైనా పాత నేరస్తులు నేరం చేసి ఉంటే వెంటనే వారి ఫోటో వారి బయోడేటా వారు చేసిన నేరం వివరాలు క్షణంలోనే తెలిసిపోతాయి పాత నేరస్తుల ఫోటోలు తీసి మరియు ఫింగర్ ప్రింట్ ద్వారా చెక్ చేయడం జరిగిందని తెలిపినారు నేను సైతం అనే కార్యక్రమం ద్వారా గ్రామాలలోని ప్రజలు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు వ్యాపారస్తులు గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పోలీస్ శాఖకు సహకరించాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన అమాయకులైన ప్రజలను కేసుల నుండి రక్షించవచ్చు, మరియు గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చునని తెలిపారు. సీజ్ చేసిన వాహనాల సంబంధించిన పత్రాలు చూపించి తీసుకొని వెళ్ళవచ్చు, లిక్కర్ మరియు గుట్కాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు,ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని తెలిపినారు. ఈ రోజు స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులు వాటికి సంబంధించిన పత్రాలు చూపించిన తర్వాత తిరిగి వారి వాహనాలను వారికే అప్పగించడం జరుగుతుందని. కాలనీలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ తిరుగుతున్న మరియు గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి గుట్కాలు అమ్ముతున్నా కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినచో వెంటనే చర్యలు చేపడతాం అని యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని వారి తల్లిదండ్రులకు మరియు వారి ప్రాంతానికి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలను





రక్షించడానికే తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు. ఎలాంటి పరిచయ లేని వారికి ఇల్లు కిరాయి ఇవ్వవద్దని తెలిపినారు. సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమంది తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు సంబంధించిన వివరాలు, ఓటిపి తదితర నెంబర్లు ఎవరికీ తెలియపరచ కూడదు వాట్సఅప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్ సి ఆర్ పి. పోర్టల్ లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ చేయండి తదితర అంశాల గురించి గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు నరసింహారావు, కనకయ్య, అసిఫ్, అపూర్వ రెడ్డి, రాజేష్, హరీష్, పరుశు రామ్, ఆర్ఎస్ఐలు రోహిత్, బాలకృష్ణ ెంకటరమణ, అంజయ్య, మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ కెరిటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 26 బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం హాజరైన బిజెపి మర్పల్లి మండల అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ సిరిపురం లక్ష్మణ్ హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాధవ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బండారు శృతి డాక్టర్ రాజశేఖర్

## వెదురు ద్వారా కొత్త తరహా పనిముట్లు తయారుచేసి ఆర్థిక స్వావలంబన సాధించాలి.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 26): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రం లో వెదురు ద్వారా పనిముట్లు తయారు చేయు వారికి కొత్త పద్ధతిలో కొత్త కొత్త డిజైన్లు చేసి ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం హస్తకళల డిపార్ట్మెంట్ ద్వారా మాతృభూమి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నెల రోజుల వెదురు డిజైనింగ్ శిక్షణ శిబిరాన్ని తెలంగాణ హస్తకళల డిపార్ట్మెంట్ వివో గౌతమ్ దత్త సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా లభించే వెదురుతో అనేక రకాలుగా ఇంటీరియర్ డిజైన్లు, షోకేస్ బొమ్మలు, ఆట వస్తువులు, సాంప్రదాయ వస్తువులు తయారు చేసినట్లయితే అధికంగా డబ్బులు వస్తాయి, కావున ఈ వృత్తిని అందరూ నేర్చుకుని ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది, దీనిని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. మాతృభూమి అధ్యక్షులు రమాకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ హస్తకళల ఆఫీస్ ఇన్చార్జి చంచల్ పల్ మాట్లాడుతూ 30 మందికి మాత్రమే శిక్షణకు అవకాశం ఉంటుందని ,ప్రతి రోజు వచ్చు వారికి రోజు ?300 ఉపకార వేతనం కూడా అందజేస్తామని, కావున మీరు రెగ్యులర్ గా రావాలని కోరారు, హస్తకళల ఎంపైర్ డిజైనర్ శ్రీ మోహన్ కన్నా గారు, ట్రైనర్ శ్రీ జోర్రిగల కృష్ణయ్య మాట్లాడుతూ ఈ శిక్షణ కేంద్రం మీ గ్రామానికి రావడం మీ అదృష్టమని, మాతృభూమి సంస్థ ద్వారా మినిస్టర్ ఆఫ్ టెక్స్టైల్ సహకారంతో ఈ కార్యక్రమం వచ్చింది దీన్ని అందరూ సద్వియోగం చేసుకోవాలని కోరారు. 30 మంది శిక్షణార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మాతృభూమి ఫౌండర్ శ్రీమతి మంజుల, గ్రామస్తులు ఆదిశేషయ్య, వెంకట్, కీర్తి రవి, పిల్లి రాజు, పేరామ్ హుస్సేన్.. తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి /కొమురవెల్లి ఆగస్టు 26: కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో కృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయం ముందు ఉట్టి కొట్టి కార్యక్రమాన్ని నిర్వహించగా మల్లికార్జున స్వామి ఉత్సవ మూర్తులు పురవీధుల గుండా ఊరేగించారు. దేవాలయ ఒగ్గు పూజారిలచే పెద్ద పట్నం వేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బాలాజీ, ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు సురేందర్, శ్రీరాములు, ఎలక్ట్రికల్ ఏఈ భాస్కర్ రావు, ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్ తో పాటు ఒగ్గు పూజారులు, అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోనాపూర్ పెద్ద తండాలో గిరిజన పూజారుల సమ్మేళనం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 26: మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్ పెద్ద తండా లో గిరిజన పూజారులు సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తమ తండా కు వచ్చిన మైనంపల్లి హనుమంతరావుకు గిరిజన మహిళలు నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. అనంతరం స్థానిక దేవాలయంలో బోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ జగదంబ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్ కేసర్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.



(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఆగస్టు 26 : హిందువులు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘట్ కేసర్ పట్టణం లోని హోలీ ఫేయిత్ గ్రామర్ హై స్కూల్, ఎన్ ఎఫ్ సీ నగర్ లోని స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల లోని చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో పోటీ పడ్డారు. విద్యార్థి దశలోనే మహాభారతం, భాగవతం, రామాయణం వంటి చరిత్రలు వాటి ప్రాధాన్యతను వేషధారణతో ప్రదర్శించడం వల్ల భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి తెలిపారు. అత్యుత్తమ వేశాధారణ తోపాటు ఉత్తమంగా ప్రదర్శనలు చేసిన విద్యార్థులను అయన అభినందించి బహుమతులను అందజేశారు.



# క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందజేత.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 26: జాతీయ క్రీడ ఉత్సవం సందర్భంగా మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో క్రీడాకారులకు మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావుల ఆదేశం మేరకు రామయంపేట క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ కాంగ్రెస్ నాయకుడు యువ జ్యోతి స్పోర్ట్స్ అధ్యక్షుడు సత్యం పాల్గొనడం జరిగినది.

## భర్త వేధింపులు తాళలేక ఇంట్లో నుంచి వెళ్ళిపోయిన వివాహిత.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 26): నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలం కమ్మరెడ్డిపల్లి లో ఈ నెల 23న వివాహిత అదృశ్యం అయినా సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భర్త ప్రతి రోజు తాగి వచ్చి కొడుతుండడంతో వేధింపులు తాళలేక ఇంటి నుండి వెళ్లిపోయిన వివాహిత స్వప్న(33)పోలీసులు గ్రామ పెద్దలు ఎన్ని సార్లు హెచ్చరించినా భర్త మొగులాల్ ప్రవర్తనలో మార్పు రాలేదని తెలిపిన గ్రామస్థులు తెలిపారు. స్వప్న కు ముగ్గురు ఆడపిల్లలు ఒక కొడుకు, తల్లి ఆచూకి కనిపించక తల్లడిల్లుతున్న కన్నబిడ్డలు. ఎవరికైనా కనిపిస్తే తెల్కపల్లి పోలీసులకు తెలియజేయాలని, కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# పండుగలు ఆధ్యాత్మిక చిహ్నాలు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 26: హిందూ సోదరులు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగలు ఆధ్యాత్మికతకు చిహ్నాలని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వాహకుల ఆహ్వానం మేరకు సంగారెడ్డి పట్టణంలోని గణేష్ నగర్, రామచంద్రపురం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్, బీరంగూడలోని సాయి కృప కాలనీ, ఇస్నాపూర్ లోని గోకుల్ కృష్ణ యాదవ్ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ శ్రీకృషునిని కృప రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, మాజీ సర్పంచ్లు బాలమణి, బురిగారి వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, పాండురంగ, బస్వారాజు, వేంకటేశ్వరావు, శ్రీనివాస్, హరి బాబూ, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కొడవటూరు సిద్దేశ్వర స్వామి దర్శించుకున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్



తెలంగాణ కెరటం బచ్చన్నపేట మండలం ఆగస్టు 26 జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సిద్దేశ్వర స్వామి నీ వాస్విక్ ఫౌండేషన్ అధినేత చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, మరియు వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, దంపతులు సిద్దేశ్వర స్వామిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు, ఈ కార్యక్రమంలో తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా కలిసిన, బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్, శ్రీ మారుతి కిరణ్ బూనేటి.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 28 హర్యానా గవర్నర్ గౌరవనీయులు శ్రీ బండారు దత్తాత్రేయ, చండీగఢ్ రాజ్ భవన్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి, బీజేపీ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## అమీనాపూర్ లో కూలిన ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26: నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలంలోని అమీనాపూర్ గ్రామంలో సోమవారం ఉదయం సుమారు ఏడు గంటల ప్రాంతంలో జిల్లా ప్రాథమిక ప్రభుత్వపాఠశాల ప్రహరీ గోడ కూలిపోయింది. ఉదయం కాకుండ, సోమవారం శ్రీకృష్ణా జన్మాష్టమిని పురస్కరించుకొని ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో, విద్యార్థులకు పెను ప్రమాదం తప్పిందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

## శ్రీకృష్ణుడు జన్మించిన సందర్భంగా పరిగి పట్టణంలో శోభాయాత్ర లో పాల్గొన్న నాయకులు





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 27 శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పరిగి పట్టణంలో నిర్వహించిన శోభాయాత్రలో మరియు వేణుగోపాలస్వామి ఆలయం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మాజీ మార్కెట్ చైర్మన్ సురేందర్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ కౌన్సిలర్ కృష్ణ గారు హరికృష్ణ ఆకారపు రాజు శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు...

## కృష్ణాష్టమి సందర్భంగా కెవిఎమ్ స్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 27 కులకచర్ల మండల కేంద్రంలో కేవీఎం హైస్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని గోపికల వేషధారణలతో ఉట్టి కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు...

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామానికి చెందిన కోమన్ పల్లి జమున కు బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ చొరవతో 25వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సుంకేట్ గ్రామం కాంగ్రెస్ ఇంచార్జి మారోడి సురేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేష్ మరియు సంతోష్ సుదీర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి



తెలంగాణ కెరటం బచ్చన్నపేట మండలం ఆగస్టు 26 జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడువటూరు గ్రామంలో నడిగోట్టు సురేష్, పాలు ఇచ్చే ఆవు ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ దగ్గర కరెంట్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందింది, కండ్ల ముందు ఆవు చనిపోవడంతో సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు, సుమారు 90 వేల రూపాయలు ఆవు చనిపోవడంతో, ప్రభుత్వం మా కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.

## రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,26 : కృష్ణాష్టమి పురస్కరించుకొని స్థానిక రవీంద్ర ప్లే స్కూల్లో చిన్నారి విద్యార్థిని, విద్యార్థుల చే ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. పాఠశాలలోని చిన్నారులు వేసిన గోపిక, కృష్ణుడి వేషదారనలు అహుతులను ఆకట్టుకున్నాయి. గోపికలు వెన్న చిలకడం, చిన్ని కృష్ణులకు వెన్నె ముద్దలు తినిపించడం, కృష్ణయ్యలు ఉట్టి కొట్టె సన్నివేశాలు చూపరులను మంత్ర ముగ్దులను చేశాయి.

## కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుని వేషా ధారణతో

తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి ఆగస్టు 26 మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం జరిగింది. మండలంలోని భుజరంపేట్ గ్రామంలో శ్రీకృష్ణ వేషం వేసి భుజరంపేట్ గ్రామంలోని వీధిలో తిరుగుతూ ఉట్టి కొట్టడం ప్రతి గల్లీలో తిరిగింది. కృష్ణ నీ వేషం వేసిన గ్రామంలో ఉన్న గుళ్ళ దగ్గర భజన చేసుకుంటూ గ్రామంలో ర్యాలీగా నిర్వహించుకుంటూ ప్రతి ఇంట కట్టిన ఉట్టి ని కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భజన భక్తులు మరియు గ్రామ ప్రజలు గ్రామ యువకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## మెదక్ జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహించడం జరిగింది.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 26: బిజెపి మెదక్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యశాల (వర్క్ షాప్ )నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ మురళీగౌడ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ ప్రధాని నాయకత్వంలో ప్రపంచంలో ఎక్కువ మెంబెర్ షిప్ కలిగిన పార్టీ బీజేపీ పార్టీ అని, గిన్నిస్ బుక్ అవార్డులో కూడా చోటు చేసుకోవడం జరిగిందన్నారు. కాబట్టి కార్యకర్తలు అందరూ కృషిచేసి సభ్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు, జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ సభ్యత నమోదులో నమోదైనటువంటి గిన్నిస్ బుక్ రికార్డును మరలా మనమే రికార్డు బ్రేక్ చేయాలని దానిని ప్రధానకి బహుమానంగా అందజేయాలని కోరారు. దీనికి తోడు స్థానిక సంస్థల ఎలక్షన్లు కూడా దృష్టి సారించాలని పిలుపునివ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి యాదవ్, కరణం పరిణిత, రఘువీరారెడ్డి, తాళ్లపల్లి రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం ఎల్ ఎం రెడ్డి, చిమ్మనమైన శ్రీనివాస్, గోడ రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు తీగల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే కంటెస్టేడ్ పంజ విజయ్, నందా రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సుభాష్ గౌడ్, రాచర్ల అశోక్, గడ్డం కాశీనాథ్, యువమోర్చ సతీష్, వివిధ మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని దర్శించుకున్న బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 27 తాండూరులో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వెళుతూ.... మార్గ మధ్యలో అనంతగిరి శ్రీ అనంతపద్మనాభ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన, డాక్టర్ బంగారు లక్ష్మణ్ కుమార్తె, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బంగారు శృతి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ పటేల్, సీనియర్ నాయకులు కే పి రాజు, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, మాజీ ఎంపీటీసీ శరణరెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,26 : కోరుట్ల పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఏడు లక్షల నలపై ఎనిమిది వేల ఐదు రూపాయల విలువగల 28 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కోరుట్ల మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల రూపాయల విలువ గల 15 చెక్కులను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేష్, ఫహీం, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, అన్వర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# హెల్మెట్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26: నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రంలో హెల్మెట్, నంబర్ ప్లేట్ లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై రజినీకాంత్ వాహనదారులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు చేపడతామని ఎస్సై రజినీకాంత్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వాహనదారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



తెలంగాణ కెరటం బచ్చన్నపేట మండలం ఆగస్టు 26 జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగరం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు, కృష్ణుని, వేషధారణలో పల్లపు రామకృష్ణ, ఉట్టి కొట్టాడు, రామలింగేశ్వర స్వామి భజన మండలి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి అనంతరం పూజారి జంగిలి అంజనేయులు మాట్లాడుతూ, నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు, శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారు, ఊయల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహమును పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు కీర్తనలు పాడతారు, పుర వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళుఅని పిలుస్తారు. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పింది, కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించింది, దుష్టశిక్షణ శిష్ట రక్షణఅన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారు, కృష్ణభగవానుడుమహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన మహా భాగవతం కథలను విన్నాదృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు, వివిధ రూపాల్లో, సంప్రదాయాలతో భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి, అని అన్నారు, ఈ కార్యక్రమంలో, పూజారి జంగిలి శ్రీరామ్, దామెర సురేష్, మన పెల్లి బాలరాజు, సిద్ధులు, ఇజ్జగిరి నారాయణ, బత్తిని బాల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంగల్ పేట్ లో కొరివి కృష్ణ జయంతి



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ 26 ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గ ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో కొరివి కృష్ణ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి, మంగల్ పేట్ లోని కొరివి కృష్ణ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సంఘం నాయకులు అల్కారి సత్యనారాయణ, ఔటి శంకర్, మాసని కృష్ణ, శివ ,సాయిల్ పటేల్, గుండు మోహన్, నాగారం శ్రీనివాస్, గుండు హనుమాన్లు, మేకల శ్రీనివాస్, పత్తిరి రామకృష్ణ, కౌన్సిలర్లు రామకృష్ణ, విఠల్, పరమేశ్, రవి, బాలు పాల్గొన్నారు.



# జీడీపీ డేటాపై ఇన్వెస్టర్ల ఫోకస్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి క్వార్టర్‌కు సంబంధించి జీడీపీ డేటాను ప్రభుత్వం ఈ నెల 30 న విడుదల చేయనుంది. దీని ప్రభావం మార్కెట్‌పై ఉంటుంది.అలానే జులై నెలకు సంబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెక్టార్‌లో ప్రొడక్షన్ నెంబర్లు కూడా ఈ వారం వెలువడనున్నాయి. ఎఫ్ అండ్ ఓ మంత్లీ ఎక్స్‌పైరీ కూడా ఈ వారంలోనే ఉండడంతో, మార్కెట్‌లో ఓలటాలిటీ చూడొచ్చని ఎనలిస్టులు అంచనా వేస్తున్నారు. వడ్డీ రేట్లను తగ్గించడానికి సిద్ధమని ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ శుక్రవారం ప్రకటించారు. ఎకానమీ రెసిషన్‌లోకి జారుకోదని చెప్పారు. ఆయన కామెంట్స్‌పై సోమవారం మార్కెట్ స్పందించనుంది. గ్లోబల్ అంశాలపై కూడా ఫోకస్ పెట్టాలని ఎనలిస్టులు ట్రేడర్లకు సలహా ఇస్తున్నారు. కిందటి వారం సెన్సెక్స్ 649 పాయింట్లు (0.80 శాతం), నిఫ్టీ 282 పాయింట్లు లాభపడ్డాయి. 'మార్కెట్ ర్యాలీ కొనసాగుతోంది. యూఎస్ ఎకానమీ డేటా పాజిటివ్‌గా ఉండడంతో పాటు ఈ దేశ ఆర్థిక వ్యవస్థ రెసిషన్‌లోకి జారుకోదనే నమ్మకం కలగడంతో మన మార్కెట్లు ర్యాలీ చేస్తున్నాయి. ఇజ్రాయిల్ – హమాస్ సీజ్ ఫైర్ చర్చలు, క్రూడాయిల్ ధరలు తగ్గడం మార్కెట్‌కు సపోర్ట్‌గా ఉన్నాయి' అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఎనలిస్ట్ వినోద్ నాయర్ అన్నారు.

# మళ్లీ పుంజుకున్న ఫారెక్స్ రిజర్వు నిల్వలు..!



భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు తిరిగి పెరిగాయి. ఈ నెల 16తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 4.546 బిలియన్ డాలర్లు పెరిగి 674.664 బిలియన్ డాలర్లకు చేరాయని ఆర్బీఐ తెలిపింది.ఆగస్టు తొమ్మిదో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వు నిల్వలు 4.8 బిలియన్ డాలర్లు పతనమై 670.119 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఈ నెల రెండో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 674.919 బిలియన్ డాలర్లతో ఆల్ టైం గరిష్టానికి చేరాయి. ఫారెక్స్ రిజర్వ్ నిల్వల్లో కీలకమైన ఫారిన్ కరెన్సీ అసెట్స్ 3.609 బిలియన్ డాలర్లు వృద్ధి చెంది 591.569 బిలియన్ డాలర్లకు పెరిగాయని ఆర్బీఐ తెలిపింది. బంగారం రిజర్వు నిల్వలు 865 మిలియన్ డాలర్లు పెరిగి 60.104 బిలియన్ డాలర్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 60 మిలియన్ డాలర్లు వృద్ధి చెంది 18.341 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఐఎంఎఫ్ లో భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 12 మిలియన్ డాలర్లు పెరిగి 4.65 బిలియన్ డాలర్లకు చేరాయని ఆర్బీఐ తెలిపింది.



# ఆల్‌టైమ్ హై దరిదాపుల్లో సూచీలు..

దేశీయ స్టాక్ మార్కెట్లు గత వారం లాభాల్లో కదలాడాయి. మదుపరులలో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. దీంతో ఓవరాల్‌గా క్రిందటి వారం మార్కెట్లు లాభాలనే సంతరించుకున్నాయి. ఫలితంగా అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 649.37 పాయింట్లు ఎగిసి 81,086.21 వద్ద స్థిరపడింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 282 పాయింట్లు ఎగబాకి 24,823.15 దగ్గర నిలిచింది. అయితే సూచీలు వరుస లాభాల్లో, పైగా ఆల్‌టైమ్ హై దరిదాపుల్లో ఉన్నందున ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నది. సెల్లింగ్ ప్రెషర్ లేదా లాభాల స్వీకరణకు ఆస్కారం ఉందని మెజారిటీ మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలావుంటే ఈ వారం ఒడిదొడుకులకు అవకాశం కనిపిస్తున్నదంటున్నారు. వివిధ పరిణామాలు మార్కెట్లపై ప్రభావం చూపనున్నాయి. కాగా, అమ్మకాల ఒత్తిడి ఎదురైతే నిఫ్టీకి 24,600 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,300 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 25,100–25,300 మధ్యకు నిఫ్టీ వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

# స్టాక్ ఎక్స్ఛేంజిలకు జరిమాన చెల్లించిన కేంద్ర చమురు సంస్థలు..




ఇండియన్ ఆయిల్, బీపీసీఎల్, గ్యాస్ యుటిలిటీ సంస్థ 'గెయిల్' సహా కేంద్ర ప్రభుత్వ చమురు సంస్థలపై దేశీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ లు జరిమాన విధించాయి. చమురు సంస్థల బోర్డుల్లో నిబంధనలకు అనుగుణంగా స్వతంత్ర, మహిళా డైరెక్టర్ల నియామకం చేపట్టడంలో విఫలమైనందుకు ఈ జరిమాన విధించాయి. ఇలా కేంద్ర చమురు సంస్థలపై స్టాక్ ఎక్స్ఛేంజ్ లు జరిమాన విధించడం వరుసగా ఐదో సారి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్పీసీఎల్), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్), ఆయిల్ ఇండియా (ఓఐఎల్), గ్యాస్ యుటిలిటీ 'గెయిల్ (ఇండియా)', మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్స్ (ఎంఆర్పీఎల్) సంస్థలపై బీఎస్ఈ, ఎన్ఎస్ఈ జరిమాన విధించాయి. జూన్ 30 లోపు నిబంధనలకు అనుగుణంగా సదరు సంస్థల బోర్డుల్లో స్వతంత్ర, మహిళా డైరెక్టర్ల నియామకంలో విఫలం అయ్యాయి. ఇదే నిబంధన అమలులో విఫలమైనందుకు కేంద్ర చమురు సంస్థలు వరుసగా ఐదు త్రైమాసికాలుగా జరిమాన చెల్లిస్తున్నాయి. బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో రూ.5,36,900 చొప్పున జరిమాన చెల్లించినట్లు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) రెగ్యులేటరీ ఫైలింగ్ లో వెల్లడించింది. బీపీసీఎల్ రూ.2,41,900 చొప్పున, హెచ్పీసీఎల్ రూ.5,36,900 చొప్పున జరిమాన చెల్లించాయి.




# కస్టమర్ల కోసం కార్లు వెయిటింగ్

ప్రముఖ కంపెనీ మారుతి సుజుకి దేశంలోని పెద్ద కార్ల తయారీ కంపెనీ. మారుతి సుజుకి కార్లు ఎక్కువ కాలం మన్నికగా ఉండటంతో పాటు మైలేజ్ వస్తాయని చాలామంది ఈ కంపెనీ కార్లను ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. అయితే ఈ కంపెనీ ప్రస్తుతం నష్టాల్లో ఉందని రిపోర్టులు తెలుపుతున్నాయి. గతంలో కంటే ఇప్పుడు ఈ కంపెనీ అమ్మకాలు గణనీయంగా తగ్గిపోయాయి. షోరూమ్‌లో లక్షలాది కార్లు ఉన్నాయని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. దేశంలో చూస్తే యువత ఎక్కువగా కొత్త మోడల్, ట్రెండింగ్ కార్ల వైపు ఆసక్తి చూపుతున్నారు. టాప్‌లో ఉన్న మారుతి సుజుకి కార్లు ఒక్కసారిగా సేల్స్ కాకపోవడానికి అసలు కారణమేంటి? గతంలో అమ్మకాలు బాగానే ఉన్నా.. ఇప్పుడు ఎందుకు తగ్గాయో చూద్దాం. మారుతి సుజుకి అనుకున్న దాని కంటే తక్కువగానే ఈ ఏడాది మొదట్లో అమ్మకాలు పడిపోయాయి.

కానీ వాహనాల తయారీ మాత్రం తగ్గించలేదు. దీంతో కార్లు డీలర్‌షిప్స్ వద్దన నిలిచిపోయాయి. అయితే ఈ ఏడాది పూర్తయ్యే సరికి కార్ల అమ్మకాలు ఇంకా తగ్గే అవకాశం ఉందని రిపోర్ట్‌లు చెబ్నుతున్నాయి. దీంతో ముందుచూపుతో కంపెనీ కార్ల ఉత్పత్తిని తగ్గించింది. అయితే కేవలం మారుతి సుజుకికి మాత్రమే నష్టాలు కాదు.. మరికొన్ని కంపెనీల కార్లు కూడా నష్టాల్లో ఉన్నాయని.. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ ఓ ప్రకటనలో తెలిపింది. కంపెనీ సేల్స్ బీభత్సంగా తగ్గాయని.. దీంతో వాహన నిల్వలు భారీగా పెరిగాయి. డీలర్‌షిప్స్ దగ్గర మొత్తం 7,30,000 కార్లు కొనుగోలు కానివి ఉన్నాయని రిపోర్టులు చెబుతున్నాయి. ఈ మొత్తం రెండు నెలల్లో అమ్ముడుపోయే యూనిట్ల సంఖ్యతో సమానంగా ఉన్నాయని చెబుతున్నాయి. అయితే ఈ సంఖ్య సుమారు 4,00,000 యూనిట్లుగా సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ అంచనా వేసింది. ఇంత అధికంగా వాహనాలు నిలిచిపోవడంతో కంపెనీ ఆందోళన చెందుతుంది. అయితే ప్రస్తుతం మార్కెట్‌లో కొత్త వాహనాలకు కూడా డిమాండ్ పెరుగుతోంది. యువత కొత్తగా మంచి మైలేజ్ ఇచ్చేవి కావడంతో పాటు ట్రెండ్‌ను ఫాలో అవుతున్నాయి. ఈక్రమంలో కొత్త వాహనాలపై మొగ్గు చూపుతున్నాయి.

# మార్కెట్లో ఉన్న బెస్ట్ సన్ రూఫ్ ఫీచర్ కార్లు




కాలం మారుతున్న కొద్దీ కార్లు కొనేవారి అభిప్రాయాలు మారుతున్నాయి. కొనుగోలుదారుల అభిరుచుల్లో మార్పులు రావడంతో వీరు ప్రత్యేకంగా కొన్నిఫీచర్లు కోరుకుంటున్నారు.ఈ నేపథ్యంలో కొన్ని కంపెనీలు కొత్త కార్లలో లేటేస్ట్ టెక్నాజీతో కూడిన ఫీచర్లను అందిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎక్కువ మంది కారులో సన్ రూఫ్ ఉండాలిన అనుకుంటున్నారు. ఈ ఫీచర్ ఉన్న కార్లకు ప్రిఫరెన్స్ ఇస్తున్నారు. కొన్ని లెక్కలను బట్టి చూస్తే సన్ రూప్ ఉన్న కార్లు ఎక్కువగా సేల్స్ అవుతున్నాయి.

అయితే కొన్నికంపెనీలు సన్ రూఫ్ ప్రధాన ఫీచర్ గా మార్కెట్లోకి వచ్చాయి. వాటిలో టాప్ కార్లు ఏవో ఇప్పుడు చూద్దాం.. టాటా కంపెనీకి చెందిన చాలా మోడళ్లు ఇప్పటికే మార్కెట్లోకి వచ్చాయి. వీటిలో ఎక్కువగా ఎస్ యూవీ వేరయింట్ లే ఉంటాయి. అయితే ఇటీవల కొన్ని మోడళ్లలో ఈ కంపెనీ సన్ రూఫ్ ఫీచర్ ను అందించి వినియోగదారులను ఆకర్షిస్తోంది. ఈ కంపెనీకి చెందిన ఎస్ వేరియంట్ లో సన్ రూఫ్ ఫీచర్ ను అందిస్తోంది. దీనిని రూ. 8.35 లక్షలతో విక్రయిస్తున్నారు. టాప్ ఎండ్ రూ.9.30 లక్షలతో అమ్ముతున్నారు. ఇదే కంపెనీకి చెందిన అల్ట్రోజ్ ఎలక్ట్రిక్ సన్ రూఫ్ ఫీచర్ ను కలిగి ఉంది. దీనిని రూ.7.45 లక్షల ప్రారంభ ధరతో విక్రయిస్తున్నారు. వివిధవేరయింట్లు ఉన్న ఈ మోడల్ రూ. 10 లక్షలతో పొందవచ్చు. దేశీయ ఆటోమొబైల్ మార్కెట్లో హ్యుందాయ్ తన కార్లతో ఆకట్టుకుంటోంది. ఈ కంపెనీకి చెందిన ఎక్స్ టర్ సన్ రూఫ్ ఫీచర్ ను అందిస్తోంది. దీనిని రూ.8.23 లక్షల ప్రారంభధరతో విక్రయిస్తోంది. ఇందులో 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ ను కలిగి ఉంది. టాప్ ఎండ్ రూ. 10 లక్షల వరకు ధర ఉంది. ఇదే కంపెనీకి చెందిన మరో కారు ఐ 20లోనూ సన్ రూఫ్ ఫీచర్ ఉంది. ఇందులో 1.2 లీటర్ 4 సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. దీనిని రూ.9.34 లక్షల ప్రారంభధరతో విక్రయిస్తున్నారు. టాప్ ఎండ్ మోడల్ రూ.10 లక్షల వరకు ఉంది.

# బంగారం ప్రియులకు గుడ్ న్యూస్..



బంగారం కొనుగోలు చేసే వారికి చిన్న ఊరట. దేశ వ్యాప్తంగా స్వల్పంగా బంగారం ధరలు పతనమయ్యాయి. ఆగస్టు 28న బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా చాలా చోట్ల 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67 వేల 090గా ఉండగా... క్రితం రోజు ధర రూ.67 వేల100గా ఉంది. అదే సమయంలో ఇవాళ 24 క్యారెట్ల10 గ్రాముల బంగారం ధర రూ.73 వేల180 పలుకుతోంది. నిన్న 24 క్యారెట్ల బంగారం ధర రూ.73 వేల190 పలికింది. అయితే రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఆదివారం ఉదయంతో పోల్చితే ఇవాళ తులం బంగారం సుమారు రూ.100 వరకు తగ్గింది. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.73 వేల 300కి చేరువైంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 67 వేల 900, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73 వేల 180గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్లు రూ. 66 వేల 940కాగా, 24 క్యారెట్ల ధర రూ. 73 వేల 300గా ఉంది.

ముంబయిలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66 వేల 940, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73 వేల 300గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ. 66 వేల 940 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.73 వేల 300 వద్ద కొనసాగుతోంది.

# కేజీ బేసిన్‌లో మరో బావి ప్రారంభం

బంగాళాఖాతంలోని కృష్ణా గోదావరి (కేజీ) బేసిన్‌లో మరో చమురు బావిని తెరిచినట్టు ప్రభుత్వ రంగంలోని చమురు, సహజ వాయువుల సంస్థ (ఓఎన్‌జీసీ) ప్రకటించింది. దీనివల్ల క్రూడాయిల్, సహజ వాయువు ఉత్పతి పెంచుకోగలుగుతామని పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో కేజీ బేసిన్‌లో ఉత్పత్తిని ప్రారంభించిన ఓఎన్‌జీసీ శనివారం కేజీ–డీడబ్ల్యూఎన్–98/2 క్లస్టర్–2 అసెట్‌లో ఐదో బావిని తెరిచి ఒక మైలురాయిని నమోదు చేసిందని స్టాక్ ఎక్స్ఛేంజీలకు పంపిన సమాచారంలో తెలిపింది. అయితే ఈ కొత్త బావి ఎంత ఆయిల్ ఉత్పత్తి చేస్తున్నది వెల్లడించలేదు. రిలయన్స్‌కు చెందిన కేజీ–డీ6 బ్లాక్ పక్కనే ఈ బావులున్నాయి. ఒక్కో బ్లాక్‌లోని కొన్ని బావులను కలిపి తాము ఒక క్లస్టర్‌గా వర్గీకరించినట్టు ఓఎన్‌జీసీ తెలిపింది. వాస్తవానికి ఈ క్లస్టర్–2లో ఉత్పత్తి 2021 నవంబరులోనే ప్రారంభం కావలసి ఉండగా కరోనా మహమ్మారి కారణంగా జాప్యం అయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఈ బ్లాక్‌లో మరిన్ని బావులను ఉత్పత్తికి తెరవాలని నిర్ణయించామని సంస్థ తెలిపింది.

ओएनजीसी
ONGC

# మాజి ప్రిన్సిపల్ నివాసంలో సిబిఐ సోదాలు

కోల్‌కతా : ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ నివాసంలో సిబిఐ ఆదివారం సోదాలు ప్రారంభించింది. ఘోష్ ప్రిన్సిపల్‌గా ఉన్న సమయంలో ఆర్‌జి కర్ ఆస్పత్రిలో ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారని అధికారులు తెలిపారు. సిబిఐకి చెందిన సుమారు ఏడుగురు అధికారులు ఉదయం 8.00 గంటల నుండి బెలియాఘట నివాసంలో ఘోష్‌ని విచారిస్తోంది. కేంద్ర భద్రతా బలగాలతో అధికారులు ఉదయం 6.00 గంటలకు ఘోష్ నివాసానికి చేరుకున్నారు. అయితే సుమారు గంటన్నరపాటు అధికారులు వేచిచూసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరో సిబిఐ అధికారుల బృందం ఆస్పత్రిలోని ఘోష్ కార్యాలయంలో సోదాలు నిర్వహించింది. ఇన్‌స్టిట్యూట్ క్యాంటీన్‌ను కూడా పరిశీలించింది. ఆర్జీకర్ ఆస్పత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ అవినీతికి



పాల్పడినట్లు గతంలో పనిచేసిన డిప్యూటీ సూపరింటెండెంట్ అక్తర్ అలీ ఫిర్యాదు చేశారు. పేషెంట్స్‌కు అవసరమైన సామాగ్రిని సరఫరా చేసేవారి నివాసాలు, కార్యాలయాలపై కూడా సిబిఐకి చెందిన అవినీతి నిరోధక విభాగం దాడులు చేస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మాజీ మెడికల్ సూపరింటెండెంట్, ఆస్పత్రి వైస్ ప్రిన్సిపల్ వశిష్ట్ మరియు వైద్య సంస్థ ఫోరెన్సిక్ విభాగానికి చెందిన మరో ప్రొఫెసర్, ఇతరులను కూడా విచారిస్తున్నట్లు తెలిపారు. ఆగస్ట్ 9న ట్రైనీ డాక్టర్ హత్యాచారానికి గురికావడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసును కోల్‌కతా హైకోర్టు సిబిఐకి బదిలీ చేసిన సంగతి తెలిసిందే.

# రైల్వే ఉద్యోగులపై పని భారం తీవ్రస్థాయిలో సిబ్బంది కొరత

న్యూఢిల్లీ : దేశంలోని రైల్వేలో పెద్ద సంఖ్యలో ఖాళీలు, ప్రాథమిక సౌకర్యాలు లేమి వంటి సవాళ్లను ఎదుర్కొంటోందని రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (ఆర్‌డిఎస్‌ఒ) తెలిపింది. రైల్వే మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన పనిచేసే ఆర్‌డిఎస్‌ఒ నిర్వహించిన అధ్యయనం ప్రకారం రైలు కంట్రోలర్లు పనిలో తక్కువ వేతన స్కేలు, ఖాళీలు, ప్రాథమిక సౌకర్యాల లేమి కారణంగా తీవ్రమైన ఒత్తిడి, సిబ్బంది కొరత వంటి అనేక సవాళ్లను ఎదుర్కుంటున్నట్లు పేర్కొంది. ఉద్యోగులపై పని భారం పెరుగుతోందని తెలిపింది. రైల్వే బోర్డుకు సమర్పించిన నివేదికలో సెక్షన్ కంట్రోలర్లు అధిక ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు చేస్తారని, దాదాపు 20 శాతం వరకు ఖాళీలు ఉండటం వల్ల వారి పని మరింత కష్టతరంగా మారిందని తెలిపింది. డిపార్ట్‌మెంట్‌లో పోస్టింగ్ చేసిన అధికారులు డబ్బు, గౌరవం, కెరీర్ వృద్ధి పరంగా తగిన ప్రతిఫలం లేకపోవడం వంటివి ఎదుర్కొంటున్నారు. 'సెక్షన్ కంట్రోలర్లు తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించడంలో ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే శీర్షికతో ఈ నివేదిక రైలు కార్యకలాపాల సామర్థ్యం, ప్రభావాన్ని పెంపొందించడానికి ఎంపిక విధానం, శిక్షణ, మౌలిక సదుపాయాలలో మెరుగుదలను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుంది. దాదాపు 1,05,555 కిలోమీటర్ల ట్రాక్‌లలో ప్రతిరోజూ వేలాది రైళ్లు వివిధ విభాగాల్లో ప్రయాణిస్తున్న ఇండియన్ రైల్వే ప్రపంచంలోని అతిపెద్ద నెట్‌వర్క్‌లలో ఒకటి అని నివేదిక పేర్కొంది. ఐఆర్ నెట్‌వర్క్‌లో 68 ఆపరేషన్ కేంద్రాలతో నియంత్రించబడుతుందని తెలిపింది. డివిజనల్ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న డివిజనల్ కంట్రోల్ ఆఫీస్, రైల్వే నెట్‌వర్క్ మొత్తం ఆపరేషన్‌లో కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొంది.

# మూడో ప్రపంచ యుద్ధం దిశగా ఉద్రిక్తతలు సాగుతున్నాయి



పశ్చిమాసియా ఉద్రిక్తతలపై అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్రిక్తతలను తగ్గించేందుకు అమెరికా అధ్యక్షుడు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. మూడో ప్రపంచ యుద్ధం దిశగా ఉద్రిక్తలు సాగుతున్నాయని హెచ్చరించారు. 'పశ్చిమాసియాలో ఉద్రిక్తలు చల్లార్చేందుకు మా కోసం ఎవరు చర్చలు జరుపుతున్నారు? బాంబులు అన్ని చోట్ల పడుతున్నాయి. కాలిఫోర్నియాలోని బీచ్‌లో స్లీపీ జో నిద్రిస్తున్నారు. డెమొక్రాట్లు బైడెన్ ను దారుణంగా బరిష్కరించారు. కామ్రేడ్ కమలా.. టాంపోన్ టిమ్‌తో కలిసి అమెరికా వ్యాప్తంగా ప్రచారం పేరుతో బస్సు యాత్ర చేస్తోంది. ఉపాధ్యక్ష అభ్యర్థిగా టిమ్ వాల్జ్ చెత్త ఎంపిక. మూడో ప్రపంచ యుద్ధం దిశగా మనం వెళ్తున్నాం. కానీ అది తగదు' అని ట్రంప్ సోషల్ మీడియా ఎక్స్ లో పోస్టు చేశారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు చర్చలు జరపడానికి అమెరికా ఎయిర్ ఫోర్స్ జనరల్ సిక్యూ బ్రౌన్ పశ్చిమాసియాలో పర్యటన ప్రారంభించారు. ఆ తర్వాత ఒక్కరోజుకే ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఆదివారం తెల్లవారుజామున దక్షిణ లెబనాన్‌పై వైమానిక దాడులతో ఇజ్రాయెల్ విరుచుకుపడింది. దీంతో, హెజ్‌బొల్లా వందలసంఖ్యలో రాకెట్లు, డ్రోన్లను ప్రయోగించింది. దీంతో పశ్చిమాసియాలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో, అమెరికా అప్రమత్తమైంది. ఇజ్రాయెల్ కు మద్దతుగా యుద్ధ నౌకలు పంపింది. ఈ దాడుల వల్ల ఇరాన్ సహా ఇతర మిలిటెంట్లు గ్రూపులు కూడా అప్రమత్తమయ్యాయి. వీటిపైనే ట్రంప్ స్పందించారు.



# తేజస్వీకి జీడీపీ అంటే ఏంటో కూడా తెలియదు

న్యూఢిల్లీ : ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) నేత తేజస్వీయాదవ్‌పై విమర్శలు గుప్పించారు. బిహార్‌లో 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వం ఉన్నప్పటికీ పలు కీలకమైన అభివృద్ధి సూచికల్లో వెనకబడి ఉందని తేజస్వీ చేసిన వ్యాఖ్యలను దుయ్యబట్టారు. "తేజస్వీ కులం, దోపిడీ, మద్యం మాఫియా, నేరాల గురించి మాట్లాడితే ఏమైనా అనడానికి వీలుంటుంది. కానీ వాటికి బదులుగా ఆయన అభివృద్ధి నమూనాల గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుంది. గత 15 ఏళ్లుగా వాళ్లు అధికారంలో ఉన్నారు. ఆయనకు జీడీపీ అంటే ఏమిటో కూడా తెలియదు. అటువంటివారు బిహార్ అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు" అంటూ ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యానించారు. తేజస్వీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్విట్జర్‌లాండ్‌లా కనిపించిన బిహార్ ఇప్పుడు హీనంగా కనిపిస్తోందా అంటూ ప్రశ్నించారు. నీతీశ్‌కుమార్ తిరిగి మహాఘట్ బంధన్‌లో చేరితే మళ్లీ గొప్పగా కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. కాగా వచ్చే ఏడాది జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 243 స్థానాల్లోనూ పార్టీ అభ్యర్థులను బరిలోకి దించుతానని ప్రశాంత్ కిశోర్ తాజాగా ప్రకటించారు. ఇటీవల తేజస్వీయాదవ్ బిహార్ అసెంబ్లీలో మాట్లాడుతూ "నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం, అవినీతిలో బిహార్ నంబర్ వన్... నేరాల్లోనూ బిహార్ నంబర్ వన్.. రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం ఉన్నప్పటికీ అభివృద్ధి చేయట్లేదు.. భాజపాకు అధికార దాహం మాత్రమే ఉంది కానీ, ప్రజలతో ఎలాంటి సంబంధం లేదు" అని అన్నారు.

# అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం..

## అక్కడికక్కడే తెలుగు వైద్యుడు మృతి..!



అమెరికాలో కాల్పుల సంస్కృతి కొనసాగుతోంది. నిత్యం ఏదో ఒక చోట ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి.తుపాకీ కాల్పుల్లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు.తాజాగా శుక్రవారం సాయంత్రం ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో ఏపీకి చెందిన డాక్టర్ మృతిచెందిన ఘటన వెలుగులోకొచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు గ్రామానికి చెందిన డాక్టర్ పేరంశెట్టి రమేశ్‌బాబు (64) శుక్రవారం దుండగుడు జరిపిన కాల్పుల్లో మరణించినట్లు ఆయన సన్నిహితులు తెలిపారు.అమెరికాలోని అలబామా రాష్ట్రంలో వైద్య వృత్తి చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.పలు చోట్ల ఆసుపత్రులు నిర్మించి ఎంతో మందికి ఉపాధి కల్పించాడు . ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఓ వీధికి అతని పేరు పెట్టారని సమాచారం. రమేశ్‌బాబు తిరుపతి ఎస్‌వీ మెడికల్ కాలేజీలో వైద్య విద్యను పూర్తి చేసిననంతరం పోస్టు గ్రాడ్యూషన్ కోసం విదేశాలకు వెళ్లాడు. జమైకాలో ఎంఎస్ పూర్తి చేసిన తర్వాత అమెరికాలో వైద్యుడిగా స్థిరపడ్డారు. కాగా ఆయన భార్య కూడా వైద్యురాలే. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. రమేష్ బాబు కరోనా సమయంలో చాలా సేవలందించారు. తాను చిన్నప్పుడు చదువుకున్న మేనకూరు పాఠశాలకు గతంలో రూ.14 లక్షల విరాళం ఇచ్చారు. అంతేకాకుండా ఆయన స్వగ్రామం మేనకూరలో సాయిబాబా నిర్మాణానికి రూ.20 లక్షల విరాళం ఇచ్చారు. ఈనెల 15న నాయుడుపేటలో బంధువుల వివాహ వేడుకల్లో పాల్గొన్న రమేష్ అంతలోనే మృతి చెందారన్న వార్త కుటుంబ సభ్యులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. అతని మరణవార్తతో స్వగ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

# మార్క్ జుకర్‌బర్గ్ పై ఎలాన్ మస్క్ సంచలన వాఖ్యలు



అంతర్జాతీయ సోషల్ మీడియా దిగ్గజాలు ఎలాన్ మస్క్, మార్క్ జుకర్‌బర్గ్‌ల మధ్య కొంతకాలంగా సీరియస్ పోరు కొనసాగుతోంది. ముఖ్యంగా ట్విట్టర్ ను కొనుగోలు చేసిన మస్క్ దాని పేరును ఎక్స్ గా మార్చి కొత్త లుక్ ఇస్తుంటే.. దానికి పోటీగా ఫేస్ బుక్ అధినేత మార్క్ జుకర్‌బర్గ్ మెటా థ్రెడ్స్ యాప్ పేరుతో మరో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ను అందుబాటులోకి తెచ్చాడు. దీంతో ఇరువురి మధ్య పోటీ మరింత ముదిరింది. ఇందులో భాగంగా వరుసగా ఇద్దరి మధ్య మాటలతూటాలు పేలుతూనే ఉన్నాయి. కాగా కొన్ని నెలల క్రితం వీరిద్దరూ కుస్తీ పడటం కోసం కూడా రెడీ అయ్యారు కానీ అనుకోని కారణాల వల్ల వారి కుస్తీ రద్దయింది. ఇదిలా ఉంటె మస్క్ తాజాగా జుకర్‌బర్గ్ పై చేసిన వాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ప్రముఖ ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సీఈవో పావెల్ దురోవ్ ను అరెస్ట్ చేసినట్టుగానే జుకర్‌బర్గ్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేయాలనీ అన్నారు.టెలిగ్రామ్ మాదిరే ఇన్స్టాగ్రామ్ లో కూడా కంటెంట్ నియంత్రణలో ఉండటం లేదని ఇన్స్టాగ్రామ్ లో పిల్లలు అనేక లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఈ కారణంగానే జుకర్‌బర్గ్‌ను అరెస్టు చేయాలని వెల్లడించారు.దీంతో వీరిద్దరి మధ్య మరోసారి అగ్గిరాజేసుకుంది. దీనిపై జుకర్‌బర్గ్ ఏ విధంగా స్పందిస్తాడో చూడాలి. కాగా టెలిగ్రామ్ లో సైబర్ నేరాలు జరుగుతున్నాయని, అలాగే కంటెంట్ నియంత్రణ లేకపోవడం వంటి తదితర ఆరోపణలపై ఆ యాప్ వ్యవస్థాపకుడు, సీఈవో పావెల్ దురోవ్‌ను నిన్న ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో పోలీసులు అరెస్ట్ చేశారు. ఒకవేల ఈ కేసులో నేరం రుజువైతే పావెల్ దురోవ్‌కు 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉన్నట్టు సమాచారం.

# 'చిత్రపరిశ్రమ'లో ఆరోపణలపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు



మలయాళ చిత్రసీమలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులపై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదికపై తీవ్ర చర్చ నడుస్తోంది. ఈ ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ఏడుగురు పోలీసు ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు కేరళ సిఎం పినరయి విజయన్ ప్రకటించారు. పోలీసు అధికారులతో ఆదివారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. తాజాగా వస్తోన్న ఫిర్యాదులు, ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ఐజి స్పర్జన్ కుమార్ నాయకత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కమిటీలో డిఐజి ఎస్ అజితా బేగం, క్రైమ్ బ్రాంచ్ ఎస్‌పి మెరిన్ జోసెఫ్, జిపి జాలీ, ఐశ్వర్య డోంగ్రే, అజిత్, మధుసూదనన్ ఉన్నారు.

# బంగ్లాదేశ్‌లో కీలక సంస్కరణలు..



సవాళ్లను క్రమంగా పరిష్కరిస్తానని ప్రజలు ఓపిక పట్టాలని బంగ్లాదేశ్ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ కోరారు.వివిధ రంగాల్లో కీలక సంస్కరణల తర్వాత స్వేచ్ఛా యుతమైన, న్యాయమైన ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఆదివారం ఆయన ఓ టెలివిజన్ చానెల్‌లో ప్రసంగించారు. తాత్కాలిక ప్రభుత్వం స్థానిక ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయడంతో పాటు, ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి కృషి చేస్తుందని నొక్కి చెప్పారు. బాధ్యతాయుతమైన రాజకీయ వ్యవస్థను ప్రవేశపెట్టడమే తన లక్ష్యమని చెప్పారు. మధ్యంతర ప్రభుత్వ పదవీ కాలానికి ఎలాంటి గడువు ఇవ్వలేదని, కానీ ప్రభుత్వం ఎప్పుడు నిష్క్రమిస్తుందో తెలుసుకోవాలని ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఉన్నారన్నారు. తన ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు స్వాగతించినందున తనకు అప్పగించిన బాధ్యతను నిర్వర్తించడానికి ప్రయత్నిస్తానన్నారు. గత ప్రభుత్వాలు దేశంలోని అన్ని సంస్థలను నాశనం చేశారని విమర్శించారు. సంస్థలపై దాడి చేయడం, నిర్దిష్ట వ్యక్తులను బెదిరించడం, కేసులు స్వీకరించేలా ఒత్తిడి తీసుకురావడం, కోర్టు ఆవరణలో ప్రజలపై దాడులు చేయడం ద్వారా ముందస్తుగా విచారణ జరిపించే ధోరణిని ప్రజలు మానుకోవాలని సూచించారు. అనేక సవాళ్లను రాత్రికి రాత్రే పరిష్కరించలేమని స్పష్టం చేశారు. ఒక క్రమ పద్దతిలో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# కఠినమైన శిక్షలు పడేలా చట్టాలు పటిష్టం చేస్తాం



ముంబయి : మహిళలపై నేరాలకు కఠినమైన శిక్షలు విధించేలా చట్టాలను మరింత పటిష్టపరుస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆదివారం ఉత్తర మహారాష్ట్రలోని జల్గావ్‌లో నిర్వహించిన లఖ్‌పతి దీదీ ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. మహిళల కోసం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గత ప్రభుత్వాలు చేసిన దానికంటే గత పదేళ్లలో తమ ప్రభుత్వం ఎక్కువ చేసిందని ప్రధాని మోదీ అన్నారు. 2014 వరకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.25,000 కోట్ల కన్నా తక్కువ రుణాలు ఇచ్చారని, అయితే గత పదేళ్లలో తమ ప్రభుత్వం రూ. 9 లక్షల కోట్ల సహాయం అందించిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 2,500 కోట్ల రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేశారు. ఈ నిధులతో 4.3 లక్షల స్వయం సహాయక సంఘాలలోని 48 లక్షల మంది సభ్యులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. లఖ్‌పతి దీదీ పథకం మహిళలకు ఆదాయాన్ని పెంపొందించడమే కాదు, భవిష్యత్ తరాలకు సాధికారత కల్పిస్తోందని అన్నారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని, దానిలో స్త్రీలది పెద్ద పాత్ర అని అన్నారు. రెండేళ్ల క్రితం పరిస్థితి ఈ విధంగా లేదని అన్నారు.

# సంజయ్ కు పాలిగ్రాఫ్ టెస్ట్

## మరో ముగ్గురికి కూడా..

మాజీ ప్రిన్సిపాల్ ఇంట్లో సిబిఐ సోదాలు కోల్‌కతా : కోల్‌కతాలో ఆర్‌జి కర్ మెడికల్ కళాశాలలో హాలులో 31 ఏళ్ల ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య కేసులో ప్రధాన నిందితుడు సంజరు రారుకు, మరో ముగ్గురికి పాలిగ్రాఫ్ టెస్ట్ (అబద్ధాలను తెలుసుకునే పరీక్ష) నిర్వహించారు. ఢిల్లీలోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీ (సిఎఫ్‌ఎస్‌ఎల్) నుంచి కొల్‌కతాకు చేరుకున్న నిపుణుల బృందం ఆదివారం కొల్‌కతాలోని ప్రెసిడెన్సీ జైలుకు చేరుకుని మొదట ఈ కేసులో ప్రధాన నిందితుడైన సంజరుకు లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించింది. అలాగే ఆర్‌జి కర్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌కు మరో ఇద్దరికి కొల్‌కతాలోని సిబిఐ కార్యాలయంలో ఈ పరీక్ష నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో సందీప్ ఘోష్ సహా ఏడుగురికి లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించేందుకు సిబిఐ కోర్టు అనుమతి కోరింది. విచారణ సమయంలో ఈ పరీక్ష ద్వారా సేకరించిన వివరాలు సాక్ష్యాలుగా కోర్టులు పరిగణించవు. అయినా తదుపరి దర్యాప్తునకు ఈ ఫలితాలు ఉపకరిస్తాయని సిబిఐ అధికారులు భావిస్తున్నారు. ఘటన అనంతరం తానే దారుణానికి ఒడిగట్టినట్టు అంగీకరించిన సంజరురారు పాలిగ్రాఫ్ టెస్ట్‌కు ముందు తాను నిర్దోషినని, తనను ఇందులో ఇరికించారని చెప్పడం గమనార్హం.

# అస్సాంలో మహిళలపై నేరాల వెనుక కుట్ర

గువాహటి: రాష్ట్రంలో ఇటీవల మహిళలపై జరుగుతున్న నేరాల వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్ర ఆరోపణలు చేశారు.నేరాల వెనుక అస్సామీల గుర్తింపును, వారి భూమిని లాక్కొనే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రజల చేతుల్లోంచి ఆర్థిక అధికారం చేతులు మారుతోందని, దీని వెనుక రాజకీయ ప్రోద్బలం ఉందని వ్యాఖ్యానించారు. "ఏ సమాజం పరిపూర్ణమైంది కాదు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుండడం వాస్తవం.గత మూడు సంవత్సరాల్లో ఈ నేరాలు తగ్గుతూ వచ్చాయి. కానీ, ఇటీవల జరిగిన నేరం (14ఏళ్ల బాలికపై సాముహిక అత్యాచారం ఘటనను ఉద్దేశిస్తూ) అసలు ఉద్దేశం వేరు. బాధితురాలి తల్లిదండ్రులు ఇకపై నాగావ్ జిల్లాలో జీవించడానికి ఇష్టపడట్లేదు" అని ఆయన పేర్కొన్నారు. "మొదటగా ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులు గ్రామాల్లోకి ప్రవేశించి నివాసాలను ఏర్పాటు చేసుకుంటారు. మరుసటిరోజు నుంచి వారు గొడ్డుమాంసం తినడం ప్రారంభిస్తారు. దీంతో అసౌకర్యానికి గురైన ప్రజలు అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. ఈ కుట్ర గత 30-35 ఏళ్లుగా సాగుతోంది. అందుకే అస్సామీ ఆందోళనలు జరిగాయి" అని ఆయన పేర్కొన్నారు.

# ఈ భంగిమలో నిద్రిస్తున్నారా!



ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చిన్న చిన్న విషయాలు కూడా చాలా ముఖ్యం. మీ నిద్ర విధానం మీ ఆరోగ్యాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తుంది. నిద్ర శారీరకంగా, మానసికంగా విశ్రాంతినిచ్చే సమయం. హాయిగా నిద్రపోవడం వలన మరుసటి రోజుకు మన శరీరం రీఛార్జ్ అవుతుంది. కాబట్టి మీరు పడుకునే గది ఉష్ణోగ్రత, కాంతి వంటివాటిని సరిగ్గా ఉంచడం చాలా అవసరం. తద్వారా మీరు మంచి నిద్ర పొందవచ్చు. అస్తవ్యస్తంగా నిద్రపోవడం వలన మీ శరీరంపైనే కాకుండా మీ మనస్సు పై కూడా చెడు ప్రభావం పడుతుంది. మీరు రాత్రి సమయంలో తప్పుడు పొజిషన్ లో నిద్రించినప్పుడు పదే పదే మేల్కొంటూ ఉంటారు. నిద్ర లేకపోవడం వల్ల మీ మానసిక స్థితి చికాకుగా మారి ఒత్తిడి పెరుగుతుంది. ఇక ఏ భంగిమలో పడుకోవడం వల్ల మీ జీర్ణక్రియ పై చెడు ప్రభావం చూపుతుంది, మీ ఆరోగ్యానికి హాని కలుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. పురుషులు లేదా మహిళలు చాలా మందికి కడుపు మీద నిద్రపోయే అలవాటు ఉంటుంది. కానీ ఈ అలవాటు మీ ఆరోగ్యానికి శత్రువుగా మారుతుంది. యాసిడ్ రిఫ్లక్స్‌తో బాధపడుతున్న వ్యక్తులు వారి కడుపు పై అస్సలు నిద్రపోకూడదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇలా పడుకుంటే కడుపు పై ఒత్తిడి తెస్తుంది. ఇది సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.

నిజానికి మీరు ఆహారం తిన్నప్పుడు, కడుపులో ఉండే ఆమ్లాలు జీర్ణం కావడానికి సహాయపడతాయి. కానీ కొన్ని కారణాల వల్ల ఈ యాసిడ్లు అన్నవాహికలోకి అంటే ఆహార పైపులోకి వచ్చినప్పుడు, యాసిడ్ రిఫ్లక్స్ సమస్య ఏర్పడుతుంది. ఇది పుల్లని త్రేనుపులకు కారణమవుతుంది. వికారం మొదలైనవి రావచ్చు. కాబట్టి తప్పుడు భంగిమలో నిద్రపోవడం వల్ల యాసిడ్ రిఫ్లక్స్ వస్తుంది. యాసిడ్ రిఫ్లక్స్ సమస్య దీర్ఘకాలం కొనసాగితే, గుండెల్లో మంట, పుల్లని త్రేన్పులు రావడమే కాకుండా నోటిపూత, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి.

# మామిడి ఆకుల్లో ఔషధ గుణాలు



మామిడి సీజన్ సుమారుగా ఎప్పుడో ముగిసి పోయింది. అయినప్పటికీ ఇప్పటికీ అక్కడక్కడ కొన్ని పండ్ల దుకాణాలలో మామిడిపండ్లను చూస్తూనే ఉంటాం. పండ్లు అన్నింటిలో మామిడి ఒక రుచికరమైనది. మామిడితో పాటు, దాని ఆకులు కూడా ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. పూజ సమయంలో కూడా తప్పనిసరిగా మామిడి ఆకులను ఉపయోగిస్తుంటారు. అయితే ఈ ఆకుల్లో కొన్ని ఔషధ గుణాలు ఉన్నాయి. ఈ ఆకులను ఆయుర్వేదంలో అనేక వ్యాధుల చికిత్సకు విస్తృతంగా ఉపయోగిస్తారు. ఈ ఆకులు బరువు తగ్గడానికి కూడా చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. కానీ ఈ విషయాల గురించి చాలా మందికి తెలిసి ఉండదు. మరి ఆ వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. మామిడి ఆకులలో అనేక రకాల ఔషధగుణాలు ఉన్నాయి. ఇందులో అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్, టెర్పెనాయిడ్లు మొదలైనవి ఉంటాయి. ఇవి కడుపులో మంచి బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తాయి. ఇది ఊబకాయం, మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బుల నుంచి కూడా రక్షిస్తుంది. మామిడి ఆకు సారం ద్వారా ఊబకాయం, మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్‌ను బాలెన్స్ చేయడంలో సహాయపడతాయి. జంతువుల పై నిర్వహించిన అనేక అధ్యయనాలు మామిడి ఆకుల సారం కణజాల కణాలలో కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుందని వెల్లడించింది. అలాగే ఊబకాయం బారిన పడకూడదనుకుంటే మామిడి ఆకులతో టీ తాగవచ్చు.

మామిడి ఆకులు బరువు తగ్గడానికి అద్భుతంగా పనిచేస్తాయంటున్నారు ఆయుర్వేద నిపుణులు. ఈ ఆకులలో ఉండే సారం అనేక రకాల సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇది జీవక్రియ కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది. ఫ్లేవనాయిడ్లు జీవక్రియను మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని అదనపు కేలరీలను బర్న్ చేస్తుంది. అంతే కాదు లావుగా ఉన్న నడుము కూడా సన్నగా మారిపోతుంది. మామిడి ఆకులు రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో కూడా సహాయపడతాయి. బరువును నియంత్రించడానికి షుగర్ లెవల్ స్థిరంగా ఉండటం ముఖ్యం. మామిడి ఆకులలో ఉండే సమ్మేళనాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. మీ ఆహారంలో మామిడి ఆకులను చేర్చుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. అతిగా తినకుండా చేస్తుంది. బరువు తగ్గడానికి, మంచి జీర్ణశక్తిని కలిగి ఉండటం ముఖ్యం.

మామిడి ఆకులు ఉబ్బరం, వాపు, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను తొలగించడానికి వాటిని ఉపయోగించవచ్చు. మామిడి ఆకులలో ఉండే ఫైబర్ టాక్సిన్స్ ను బయటకు పంపి, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది.

# డెస్క్ వర్కర్లు ఈ చిట్కాలు పాటిస్తే భుజాలలో నొప్పి ఉండదు



ఈ రోజుల్లో చాలా మంది డెస్క్ వర్క్ చేస్తున్నారు, ఇందులో 8 నుండి 9 గంటల పాటు ఒకే చోట కూర్చొని పని చేయాల్సి వస్తోంది. కానీ ఇది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. దీనితో పాటు, ప్రతిరోజూ 8 నుండి 9 గంటల పాటు ఒకే చోట కూర్చోవడం వల్ల వ్యక్తి బరువు పెరగవచ్చు. పని ఒత్తిడి ఎక్కువగా ఉంటే లేదా పని-జీవితంలో సమతుల్యత సరిగా లేకుంటే, అది వ్యక్తి మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

ఎక్కువసేపు కూర్చోవడం వల్ల వెన్ను, మెడ, భుజాల్లో నొప్పి వస్తుంది. అదే సమయంలో, తప్పు భంగిమలో కూర్చోవడం కూడా చెడు భంగిమ వంటి సమస్యలను కలిగిస్తుంది. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల కండరాల ఒత్తిడి , నొప్పి వస్తుంది, ముఖ్యంగా మణికట్టు, వీపు , భుజాలలో.

అందువల్ల, మీరు ప్రతిరోజూ 8 నుండి 9 గంటల పాటు ఒకే చోట కూర్చొని పని చేయాల్సి వస్తే, వెన్ను , భుజాల నొప్పిని నివారించడానికి మీరు తప్పనిసరిగా ఈ విషయాలను జాగ్రత్తగా చూసుకోవాలి. సరైన స్థితిలో కూర్చోండి : చాలా మంది వ్యక్తులు వంగి కూర్చుంటారు, దీని కారణంగా వారి భంగిమ చెడిపోవడమే కాకుండా, వారు దిగువ వీపు , భుజాలలో నొప్పి వంటి సమస్యలను కూడా ఎదుర్కోవలసి ఉంటుంది. కాబట్టి సరైన స్థితిలో కూర్చోండి. మీ భుజాలను వదులుగా , వెనుకకు నేరుగా ఉంచండి. కుర్చీ యొక్క ఎత్తు మీ పాదాలు పూర్తిగా నేలపై ఆధారపడి ఉండాలి , మీ మోకాలు హిప్ ఎత్తులో ఉండాలి. డెస్క్ ముందు కూర్చున్నప్పుడు, మీ మెడ నిటారుగా ఉండాలి. దీనితో పాటు, సౌకర్యవంతమైన కుర్చీని ఎంచుకోండి. మీ వెనుకభాగానికి బాగా మద్దతు ఇచ్చే ఎర్గోనామిక్ కుర్చీని ఉపయోగించండి. చిన్న విరామాలు తీసుకోండి : 8 నుంచి 9 గంటల పాటు కంటిన్యూగా కూర్చోవడం సరికాదు కాబట్టి చిన్నపాటి విరామాలు తీసుకోండి. ఇందులో మీరు నడకకు వెళ్లవచ్చు లేదా కొంత వ్యాయామం చేయవచ్చు. మీరు కుర్చీపై కూర్చున్నప్పుడు కూడా హాయిగా చేయగలిగే వ్యాయామాలు చేతులు , భుజాల కోసం చేయవచ్చు.

# శ్రీకృష్ణుని పేరుతో ఉన్న పండుతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో..



చెట్లు, మొక్కల లాగా ఆరోగ్యానికి ఔషధంగా ఉండే అనేక పండ్లు మన చుట్టూ ఉన్నాయి. కానీ, వాటి గురించి సరైన సమాచారం లేకపోవడంతో వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నాం. కొన్ని పండ్లకు భగవంతుని పేరు వచ్చేలా ఉంటాయి. అవును అలాంటి ఒక పండు పేరు 'కృష్ణా పండు'. ఆంగ్లంలో దీనిని ప్యాషన్ ఫ్రూట్ అంటారు. అయినప్పటికీ ఈ పండు దొరకాలంటే కొంచెం కష్టమైనప్పటికీ, ఔషధ గుణాలలో ఇది అమృతాన్ని పోలి ఉంటుంది. బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్, బ్లడ్ ప్రెజర్ వంటి వ్యాధులు దీని వినియోగం ద్వారా నయమవుతాయి. అలాగే ఈ కృష్ణా పండుతో కలిగే మరిన్ని ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.వైద్యనిపుణులు, కొన్ని నివేదిక ప్రకారం కృష్ణా పండులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. 100 గ్రాముల బ్లాక్ ఫ్రూట్‌లో 23 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 10 గ్రాముల డైటరీ ఫైబర్, 11.2 గ్రాముల చక్కెర, 2 గ్రాముల ప్రోటీన్‌తో పాటు విటమిన్ ఎ, ఐరన్, పొటాషియం, ఫోలేట్ వంటి ముఖ్యమైన అంశాలు ఉన్నాయంటున్నారు నిపుణులు.ప్యాషన్ ఫ్రూట్‌లో విటమిన్ సి, బీటా కెరోటిన్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి. వాస్తవానికి, ఫ్రీ రాడికల్స్ కారణంగా అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. అందుకే కృష్ణ పండు ప్రయోజనకరంగా ఉంటుంది.కృష్ణా పండు కడుపు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని భావిస్తారు. నిజానికి, ప్యాషన్ ఫ్రూట్‌లో పుష్కలంగా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. మీరు కూడా ఈ సమస్యతో పోరాడుతున్నట్లయితే, కృష్ణ పండును తినండి. దీని వల్ల మలబద్ధకం సమస్య ఉండదు. అలాగే జీర్ణక్రియ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో ప్యాషన్ ఫ్రూట్ ప్రభావవంతంగా ఉంటుంది.

కృష్ణ పండులో విటమిన్ సి తగినంత మొత్తంలో ఉందని, ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో ప్రయోజనకరంగా ఉంటుందంటున్నారు నిపుణులు. సోడియం, అధిక పొటాషియం ప్యాషన్ ఫ్రూట్‌లో ఉన్నాయి. ఇది రక్తపోటును నియంత్రించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని బాగా ఉంచుతుంది. అంతేకాకుండా అన్ని రకాల గుండె జబ్బులను నివారించడం కూడా సాధ్యమే. సెరోటోనిన్, ట్రిప్టోఫాన్ వంటి సమ్మేళనాలు ప్యాషన్ ఫ్రూట్లో ఉంటాయి. ఇవి నిద్ర హార్మోన్లను విడుదల చేయడంలో సహాయపడతాయి. ఫ్యాషన్ ఫ్రూట్‌లో క్యాన్సర్‌ను నిరోధించే గుణాలు కూడా ఉన్నాయని కొన్ని అధ్యయనాల్లో తేలింది.

# పొట్లకాయను అవాయిడ్ చేస్తున్నారా..?



మన వంటింట్లో దొరికే కాయగూరలలో పొట్లకాయ కూడా ఒకటి. పొట్లకాయను చాలా మంది తినడానికి అసలు ఇష్టపడరు. ఇంకొంతమంది మాత్రం లొట్టలు వేసుకుని మరీ తినేస్తూ ఉంటారు. అంతేకాకుండా పొట్లకాయతో రక రకాల రెసిపీలు కూడా తయారు చేసుకొని తింటూ ఉంటారు. పొట్లకాయ వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఈ పొట్లకాయ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే మాత్రం తినకుండా అసలు ఉండలేరు. ఈ కాయగూరని అవాయిడ్ చేస్తున్న వాళ్ళు సైతం తినడం మొదలుపెడతారు. మరి పొట్లకాయ వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. చాలామంది బరువు తగ్గడానికి ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అలాంటివారు పొట్లకాయ తీసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుందని ఈజీగా బరువు తగ్గవచ్చు అని చెబుతున్నారు. పొట్లకాయలో పోషకాలు మెండుగా ఉంటాయి. అధికంగా ఫైబర్‌తో పాటు స్వల్పంగా ప్రోటీన్లు, పిండిపదార్థాలు ఉంటాయి. అలాగే విటమిన్ ఎ, బీ1, బీ2, బీ3, బీ6, బీ9, సితో పాటు కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, పాస్పరస్, సోడియం, జింక్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇది మన జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మనం తిన్న ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడానికి తోడ్పడుతుంది. పొట్లకాయలో చాలా మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది మీకు త్వరగా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఆకలిని తగ్గిస్తుంది. దాంతో ఈజీగా బరువు తగ్గవచ్చు. అలాగే ఈ కాయలను తింటే థైరాయిడ్ గ్రంధి పనితీరు మెరుగు పడుతుంది విటమిన్ ఎ, విటమిన్ సి, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక పోషకాలు పొట్లకాయలో ఉన్నాయి. ఇవి మన శరీరానికి శక్తిని ఇస్తాయి. పొట్లకాయ డయాబెటిక్ రోగులకు దివ్యౌషధం అని చెప్పవచ్చు. ఇందులో యాంటీ డయాబెటిక్ నియంత్రించే లక్షణాలు కనిపిస్తాయి. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిని తగ్గిస్తుంది. అంతేకాకుండా ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. పొట్లకాయలో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయి. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంతో పాటు డీహైడ్రేషన్ ను నివారించడంలో పొట్లకాయ ఉఫయోగపడుతుంది. అలాగే కిడ్నీ పనితీరును కూడా మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. పొట్లకాయ తీసుకోవడం వల్ల కిళ్ళ నొప్పులు వాపులు వంటి సమస్యలు కూడా ఉండవని చెబుతున్నారు.

# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే..!

ప్రస్తుతం మన ఆహారపు అలవాట్లు చాలా మారిపోయాయి. జంక్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటున్నారు. వాటిలో చాలా రసాయనాలు, ప్రిజర్వేటివ్‌లు ఉంటాయి. ఇవి కాలేయం, మూత్రపిండాలలో మురికిని పెంచుతాయి. ఇది అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఇవి మన శరీరంలోని రెండు ముఖ్యమైన భాగాలు. ఇవి శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇవి మన శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడంలో సహాయపడతాయి. డిటాక్సింగ్ ద్వారా శరీరంలో పేరుకుపోయిన మురికి మొత్తం తొలగిపోతుంది. ఉదయం నిద్ర లేవగానే కొన్ని ప్రత్యేకమైన పనులు చేయడం ద్వారా మన శరీరాన్ని డిటాక్స్ చేసుకోవచ్చు. ఆ 5 టాస్క్‌లు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం. ఉదయాన్నే ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిని తాగడం మీ శరీరాన్ని డిటాక్స్ చేయడానికి ఉత్తమ మార్గం. గోరువెచ్చని నీరు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. టాక్సిన్స్‌ను బయటకు పంపడంలో కూడా సహాయపడుతుంది. రోజూ వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. మీరు మీ సౌలభ్యం ప్రకారం ఏదైనా వ్యాయామం చేయవచ్చు. వేగంగా నడవడం, పరుగు, సైక్లింగ్ మొదలైనవి కొన్ని మంచి ఎంపికలు. ఈ వ్యాయామాలన్నీ శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడతాయి. తద్వారా శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. పండ్లు తినడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. అవి మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే అనేక రకాల పోషకాలను కలిగి ఉంటాయి. పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడతాయి. మీరు ఆపిల్, ద్రాక్ష, నారింజ వంటి పండ్లను తినవచ్చు. గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం కలిపి తాగడం వల్ల రుచి పెరగడమే కాకుండా శరీరం హైడ్రేటెడ్ గా ఉంటుంది. అంతే కాదు. శరీరం లోపల పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బచ్చలికూర, మెంతులు, ఆవాలు వంటి ఆకు కూరలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలోచ టాక్సిన్స్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది.

# మంచు ఫ్యామిలీ మూడోతరం



# సాయి పల్లవి నటించిన ఫస్ట్ చిత్రం

టాలీవుడ్ లో నాచురల్ హీరోయిన్ అనగానే అందరికీ గుర్తుకు వచ్చే హీరోయిన్ సాయి పల్లవి.. తను న్యాచురల్ లుక్ తోనే ఈ ముద్దుగుమ్మ అందర్నీ ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా డాన్స్ తో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. సౌత్ ఇండియాలోనే మంచి పాపులారిటీ సంపాదించుకున్న హీరోయిన్గా పేరు సంపాదించుకుంది. మొదట మలయాళం చిత్రం ప్రేమమ్సినిమా ద్వారా సాయి పల్లవి ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిందని అందరూ అనుకుంటూ ఉంటారు. కానీ నిజానికి అంతకంటే ముందు సాయి పల్లవి ఒక సినిమాలు యాక్ట్ చేసిందని విషయం చాలామందికి తెలియకపోవచ్చు.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సాయి పల్లవి ఈ విషయాన్ని రివిల్ చేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. చాలామంది తను ప్రేమమ్ చిత్రంతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు అనుకుంటున్నారు.. కానీ అంతకుముందు తాను రెండు చిత్రాలలో నటించాలని కూడా తెలియజేసింది.. ఒకటి కస్తూరి మాన్ ధామ్ ధూమ్ మరొకటి తమిళ సినిమాలో చిన్న పాత్రలో నటించిన తెలిపింది. విషయాన్ని అభిమానులు తెలిసిన వెంటనే ఆ చిత్రాలకు సంబంధించి కొన్ని క్లిప్పింగ్ వీడియోలను కూడా సోషల్ మీడియాలో తెగ వైరల్ గా చేస్తున్నారు. ఆ వీడియోలను అప్పటికి ఇప్పటికీ కంపేర్ చేస్తూ పలు రకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. అలాగే తను నటించిన టాలీవుడ్ ఫస్ట్ మూవీఫిదాసినిమా తనకి గుర్తుండిపోయే సినిమా అని ఫిదాసినిమాపోస్టర్ మొదటిసారి చూసినప్పుడు తన కళ్ళల్లో నీళ్లు తిరిగాయని తెలియజేసింది.

# పెద్ద సాహసం చేస్తున్నసుహాస్



2018లో "పడి పడి లేచే మనసు" సినిమాతో సిల్వర్ స్క్రీన్ కి పరిచయమయ్యాడు సుహాస్. తర్వాత డియర్ కామ్రేడ్లో ఒక మంచి రోల్ పోషించాడు. రెండేళ్లలోనే అంటే 2020లో కలర్ ఫోటో సినిమా ద్వారా తెలుగు తెరపై హీరోగా మెరిశాడు.హిట్ ది సెకండ్ కేసులో నెగిటివ్ రోల్ చేసి ఒక అవార్డు కూడా గెలుచుకున్నాడు. రైటర్ పద్మభూషణ్ సినిమాతో మరోసారి హీరోగా అలరించాడు. రీసెంట్గా అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాతో ఒక మోస్తారు హిట్ కూడా సాధించాడు. ఇప్పుడు ఏకంగా ఐదు సినిమాల్లో నటిస్తూ చాలా బిజీగా ఉన్నాడు. 'జనకా అయితే గనకా' అనే సినిమాలో హీరోగా చేస్తున్నాడు ఇది త్వరలోనే రిలీజ్ కానుంది. ఈ సినిమాను సందీప్రెడ్డి బందల అనే కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్నాడు. సందీప్ 'సలార్' సినిమాకు డైలాగ్స్ రాసి మంచి పేరు తెచ్చుకున్నాడు. సుహాస్ కు అలాంటి ఒక హిట్ తెచ్చి పెడతాడో లేదో చూడాలి.

ప్రభాస్ ఈ హీరో కొత్త సినిమా టీజర్ని విడుదల చేశాడు. ఈ సినిమాలోని మొదటి పాట ప్రేక్షకులకు బాగా నచ్చింది. ఈ యంగ్ హీరో ఇప్పుడు ఒక ఛాలెంజింగ్ డెసిషన్ తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఈ మూవీని సుహాన్ అమెరికాలో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాడట. అంటే, అమెరికాలో ఈ సినిమాని ప్రదర్శించే హక్కులు సుహాస్ కొనుగోలు చేశాడు. ఒకవేళ ఆ మనీ వెనక్కి తిరిగి రాకపోతే చాలా నష్టపోతాడు.ఒక కార్యక్రమంలో సుహాన్ మాట్లాడుతూ, "ఈ సినిమా చాలా ఫన్నీగా ఉంటుంది. ఇందులో నేను ఒక మధ్యతరగతి వ్యక్తిగా నటిస్తున్నాను. ప్రతి విషయాన్ని జాగ్రత్తగా గమనించే వ్యక్తిగా నేను కనిపిస్తాను. ప్రేక్షకులందరూ ఈ సినిమాని చూసి ఆనందిస్తారు" అని చెప్పాడు. సుహాస్ దర్శకుడి పనిని మెచ్చుకున్నాడు. దిల్ రాజు సహాయం చేసినందుకు కూడా కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సినిమాను దిల్రాజు ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ సంస్థ ముందుగా 'బలగం' అనే చాలా పెద్ద హిట్ సినిమాను తీసింది. ఇక సుహాస్ కొత్త సినిమాలో హాస్యం, భావోద్వేగాలు రెండూ ఉన్నాయి. ప్రతి ఒక్కరినీ ఈ సినిమా ఆకట్టుకుంటుంది. హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి ఈ సినిమాను నిర్మించారు. శిరీష్ ఈ సినిమాను ప్రదర్శిస్తున్నాడు. సాయి శ్రీరం ఈ సినిమాకు కెమెరా దర్శకుడు. ఈ మూవీ సెప్టెంబర్ 7న థియేటర్లలో గ్రాండ్గా విడుదల కాబోతుంది. ఇది పెద్ద హిట్ అయితే సుహాస్ స్టార్ హీరోగా ఎదుగుతాడు.




మంచు మోహన్ బాబు క్యారక్టర్ ఆర్టిస్ట్గా ఇండస్ట్రీలో అడుగుపెట్టి హీరోగా ఇండస్ట్రీ హిట్ సినిమాలు అందించి కలెక్షన్ కింగ్ గా పేరుతెచ్చుకున్నాడు మోహన్ బాబు. ఎటువంటి పాత్రనైనా అలవకగా చేసేయగల అద్భుతమైన నటుడు మోహన్ బాబు. విలన్, హీరో, సహాయనటుడు ఇలా మోహన్ బాబు చేయని పాత్ర లేదు. జూనియర్ ఎన్టీయార్ హీరోగా వచ్చిన యమదొంగలో యముడి పాత్రలో ప్రేక్షకులను మెప్పించాడు. మోహన్ బాబు వారసులుగా టాలీవుడ్ కు పరిచయమయ్యారు మంచు విష్ణు, మంచు మనోజ్, మంచు లక్ష్మి. మంచు విష్ణు ప్రస్తుతం తెలుగు సినీ మా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. మంచు మనోజ్ విభిన్న సినిమాలు చేస్తూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు. మంచు లక్ష్మి పలు చిత్రాల్లో నటించి మెప్పించింది.

ఇప్పుడు మంచు ఫ్యామిలీ మూడవ తరం టాలీవుడ్ లో అడుగుపెడుతోంది. మంచు విష్ణు కొడుకు అవ్రామ్ భక్త మంచు సినిమాలలో నటిస్తున్నాడు. మంచు విష్ణు నటిస్తూ నిర్మిస్తున్న పాన్ ఇండియా చిత్రం కన్నప్ప. ఈ చిత్రంలో అవ్రామ్ భక్త 'తిన్నడు' పాత్రలో నటిస్తున్నాడని అందుకు సంబంధించి అవ్రామ్ ఫస్ట్ లుక్ ను శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రిలీజ్ చేశారు మేకర్స్. పాన్ ఇండియా భాషల్లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో రెబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్ వంటి స్టార్ హీరోలు నటిస్తున్నారు. డిసెంబర్ లో వరల్డ్ వైడ్ గా రిలీజ్ కానుంది కన్నప్ప.

# ఒటిటిలో అట్టర్ఫ్లాప్..?

సాధారణంగా థియేటర్లలో ఫ్లాప్ అయినా సినిమాలు ఓటీటీలో మాత్రం బాగానే ఆడుతుంటాయి. కొన్నిసార్లు మాత్రం ఈ సీన్ రివర్స్ అవుతుంది. దానికి కారణాలు ఏదైనా కావచ్చు.ఇటీవల థియేటర్లలో విడుదలై సూపర్ హిట్ సినిమా అయిన "ముంజ్య". ఇప్పుడు ఇది ఇంట్లో కూర్చుని చూసే ఓటీటీ ప్లాట్ఫామ్లో అందుబాటులోకి వచ్చింది. ఈ సినిమా చూసిన వాళ్లు దీని గురించి రకరకాలుగా అభిప్రాయాలు చెప్తున్నారు. ఈ మూవీ అసలు ఎలా హిట్ అవుతుందో తెలియడం లేదు అంటూ కామెంట్ చేస్తున్నారు.ఈ సినిమా కథ ఏంటంటే, ఒక యువకుడు తన పుట్టిన ఊరు వెళ్తాడు. అక్కడ తన కుటుంబానికి సంబంధించిన ఒక రహస్యం తెలుసుకుంటాడు. అంతేకాదు, "ముంజ్య" అనే కోపం గల దెయ్యం కూడా అతనికి కనిపిస్తుంది. ఆ దెయ్యం పెళ్లి చేసుకోవాలని కోరుకుంటుంది. ఆ తర్వాత ఆ యువకుడు ముంజ్య దెయ్యం నుంచి తననూ, తన ప్రేయసిని కాపాడుకోవాలి. ఇలా కాపాడుకోవడానికి అతను చేసే ప్రయత్నాలు చాలా ఫన్నీగా ఉంటాయి. ఈ సినిమా ఇప్పుడు డిస్నీ ప్లస్ హాట్స్టార్లో అందుబాటులో ఉంది. ఈ సినిమాలోని కామెడీ బాగా నవ్విస్తుంది. ఇందులో కొన్ని భయానక దృశ్యాలు కూడా ఉన్నాయి. కానీ సినిమాలోని కంప్యూటర్ గ్రాఫిక్స్ మాత్రం అంత బాగోలేవు. చాలా మందికి ఈ సినిమా బాగా నచ్చింది. చాలా ఖాళీగా ఉన్నప్పుడు మాత్రమే ఇది ఏం చూడొచ్చని పనులు మానుకొని చూడాల్సినంత గొప్ప కంటెంట్ దీంట్లో ఏమీ లేదని మరి కొంతమంది అంటున్నారు. ఈ సినిమా ఎందుకు ఇంత పెద్ద హిట్ అయ్యిందో అని చాలామంది ఆశ్చర్యపోతున్నారు. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 140 కోట్ల రూపాయలు వసూలు చేసింది.

ఈ సినిమా కథ చాలా బాగుంది. కానీ సినిమా చివరి భాగం ఇంకా బాగుండాల్సింది. చివరి దృశ్యాలు అంత బాగా ఉ ండకపోయినా, సినిమా అలా అలా ముగిసింది. ఇది 'భేడియ' అనే మరో హారర్ కామెడీసినిమా క్లైమాక్స్లా ఉంది. కానీ ఇప్పుడు చాలా మంది సినిమాలు థియేటర్లో హిట్ అయితే, ఓటీటీ ప్లాట్ఫామ్లో చూసినప్పుడు నెగిటివ్ రివ్యూస్ ఎక్కువగా వస్తున్నాయి.



Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net